KANCHARLA

# మనసులో మాట


నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ

అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం

బుధవారం 26 ఆగస్టు 2026 పేజీలు 16

మళ్ల విజయ ప్రసాద్

# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

**(విశాఖపట్నం - మనసులో మాట) :** మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ గ్రూప్ సంస్థలపై గతంలో కొన్ని ఆర్థిక లావాదేవీలకు చెందిన అక్రమాల ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఆగస్టు 2026 లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని ఆయన నివాసాలు, కార్యాలయాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (డబ్లుబిఇపిఎల్) సంస్థలో భారీ స్థాయిలో ఆర్థిక అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించి ప్రజల నుండి రూ. 2,000 కోట్ల కంటే ఎక్కువ డిపాజిట్లను

..మిగతా 16లో

మళ్ల విజయ ప్రసాద్ విశాఖపట్నం రాజకీయాల్లో గుర్తింపు పొందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త మరియు సినిమా నిర్మాత. మళ్ల విజయ ప్రసాద్ తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రారంభించారు. 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుండి పోటీ చేసినప్పటికీ, టీడీపీ అభ్యర్థి గణబాబు (పి.జి.వి.ఆర్. నాయుడు) చేతిలో ఓటమి పాలయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆయనకు ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఎపిఇడబ్లూఐడిసి) చైర్మన్‌గా కీలక బాధ్యతలు అప్పగించారు. 2024 సెప్టెంబర్‌లో ఆయనను విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త (ఇన్‌ఛార్జ్)గా పార్టీ నియమించింది. ఆయన రాజకీయ ప్రస్థానం అలా సాగుతుండగా వేరొక వైపు ఆయన 'వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్' వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. రియల్ ఎస్టేట్, రవాణా రంగాల్లో వ్యాపారాలు నిర్వహించారు. ఆయన సినీ రంగంలో నిర్మాతగా మారి 'వెల్ఫేర్ క్రియేషన్స్' బ్యానర్‌పై కొన్ని తెలుగు సినిమాలను నిర్మించారు. విశాఖపట్నంలో ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కాలేజీలను స్థాపించారు. 1999లో విశాఖపట్నం కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ కంపెనీలో కలెక్షన్ ఏజెంటుగా సాదాసీదా జీవితం కొనసాగించిన విజయ ప్రసాద్ కోట్ల రూపాయలకు అధిపతిగా, సినిమా నిర్మాతగా, ఎమ్మెల్యేగా ఎదిగి తీరు అబ్బురపరుస్తోంది. అది తెలుసుకునే ముందు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది



## అఖండ గోదారిని ఆరాధించేలా
# పుష్కరాలు

- గోదావరి పుష్కరాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

4

## నిడదవోలులో రూ.3.69 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు పనులు శరవేగం



6

మనసులో మాట

# సామర్లకోటలో అభివృద్ధి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**సామర్లకోట (మనసులో మాట )ఆగస్టు 25;**

సామర్లకోటలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి పథకాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు తెలిపారు.స్థానిక అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే చినరాజప్ప, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు రాజు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. తెలుగుదేశం పార్టీ సామర్లకోట టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జనసేన టౌన్ అధ్యక్షులు సరోజ వాసు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో నేతలు కంటే జగదీష్ మోహన్, అడబాల కుమార్ స్వామి, యార్లగడ్డ రవిచంద్ర, బలుసు వాసు, గోల్టి సత్యనారాయణ, పడాల వీరబాబు,



వల్లూరి శివశంకర్ (దొరబాబు) కాపవరపు కుమార్,కాళ్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో లారీ బ్యాటరీలు చోరీ



**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;**

సామర్లకోటలో వాహనాలకు రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. సోమవారం రాత్రి సామర్లకోటలో పార్క్ చేసిన మూడు లారీల నుండి అత్యంత విలువైన సెల్ఫ్ మోటర్ బ్యాటరీలు చోరీకి గురైనట్లు వాహనదారులు వివరించారు. ఒక్కొక్క బ్యాటరీ 50 నుండి 60 వేల రూపాయలు ధర ఉంటుందన్నారు. సామర్లకోట పట్టణంలో పోలీసుల నిఘా, రాత్రి గస్తీ సక్రమంగా లేకపోవడంతో ఇళ్ళ ముందు పార్కు చేస్తున్న బైకులు, స్కూటర్లు తరచూ చోరీలకు గురవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మోటార్ సైకిళ్ళు స్కూటర్లు చోరీకి గురైనప్పటికీ పోలీసులు కూడా కేసు నమోదు చేయని విషయం బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా వాహనాలకు రక్షణ కల్పించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు

# కల్లుగీత కార్మికులు ఐక్యం కావాలి... ఐఎఫ్టీయూ నేత వెంకటేశ్వరావు




**మండపేట (మనసులో మాట ఆగస్టు 25:**

కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామం లో మంగళవారం కౌజులకొంపలలోని బీసీ కమిటీ హాలులో కల్లుగీత కార్మిక సంఘ మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సంఘ సంఘం అధ్యక్షులు గుత్తుల ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అంగర, కండ్రిక, తాతపూడి, కౌజులకొంపలు తదితర గ్రామాలకు చెందిన సుమారు 70 మంది కల్లుగీత కార్మికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు చట్ట పరం గా కనీస సౌకర్యాలు లేక అనేక అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా గీత కార్మికులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రత్యేక జీవోను ఆంధ్రప్రదేశ్‌లోనూ తీసుకురావాలని డిమాండ్ చేశారు.కల్లుగీత కార్మికులకు వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, ఉపాధి రక్షణ కల్పించడంతో పాటు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం కల్లుగీత కార్మికులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్టీయూ అనుబంధంగా కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడినందుకు కార్మికులను ఆయన అభినందించారు. రాబోయే కాలంలో కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాలను నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు ఎస్.కె. కమల్ భాష, పిల్లి శ్రీనివాస్, కోణాల రాంబాబు, దూలం వెంకటేష్, పోలినాటి శ్రీనివాస్, దాయం శ్రీనివాస్, సందాల గోవిందు, గంటా భూలోకం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లో రియామని ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు




**అమలాపురం( మనసులోమాట) ఆగస్టు 25:**

భారత ప్రభుత్వం తపాల శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రియామని ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని అమలాపురం డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ చెరుకూరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జీవనోపాధి కోసం ఇతర దేశాలు వెళ్లేవారు వారి గ్రామాలకి మనీ ట్రాన్స్ఫర్ చేసుకోవడానికి ఆయా గ్రామాల పోస్ట్ ఆఫీస్ లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్ఫర్ సేవలు మీ గ్రామంలోని తపాలా శాఖ కార్యాలయంలో బ్రాంచ్ తపాల శాఖ పోస్ట్ మాస్టర్ వద్ద అతి సులభంగా పొందుకొనే సౌకర్యం కల్పించడం జరిగిందని ప్రజలు విదేశాల నుండి నగదు పంపిణీ జరుపుకునే వాళ్లు సంబంధిత లబ్దిదారు ఆధార్ పాన్ లావా దేవి పిన్ నెంబర్ వివరాలతో సొమ్ములు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. మీ దగ్గరలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు.

## అమలాపురంలో నూతన డిఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం( మనసులోమాట )ఆగస్టు 25:**

అమలాపురం పట్టణంలోని పాత పోలీస్ క్వార్టర్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డిఎస్పీ) కార్యాలయాన్ని శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఏలూరు రేంజ్ డి ఐజి జివిజి అశోక్ కుమార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించడానికి, పోలీసు సేవల పరిధిని విస్తరించడానికి ఈ కార్యాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా , అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు, సీఐల తో పాటు ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు పెచ్చేట్టి చంద్రమౌళి, మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు నిర్వహించాలి డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్






**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;**

పెద్దాపురం డివిజన్ పరిధిలో మిలాద్ ఉన్ నబి వేడుకలను చక్కటి వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించాలని పెద్దాపురం డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్ ఆదేశించారు. మంగళవారం సామర్లకోట పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు కృష్ణ భగవాన్ (సామర్లకోట) వై ఆర్ కే శ్రీనివాసరావు (పెద్దాపురం) ఎస్ఐ రాజా ఎస్ఐ మూర్తి తదితర పోలీసులు సమీక్షలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి బాలగంగాధర్ తిలక్ తెలిపారు. ముస్లిం మత పెద్దలు యువత కూడా వేడుకలను చక్కటి వాతావరణంలో ఆహ్లాద భరితంగా నిర్వహించాలని, పోలీసులకు సహకరించాలని డిఎస్పి తిలక్ కోరారు. అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా మత పెద్దలు ముందుగానే జాగ్రత్తలు చేపట్టాలని కూడా డీఎస్పీ తిలక్ ఆదేశించారు. పెద్దాపురం డివిజన్లో వేడుకలను పురస్కరించుకుని పోలీసులు పూర్తి భద్రత, నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు కూడా డి.ఎస్.పి తెలిపారు

# కేవలం మ్యాప్‌లు చూపించి సంతకాలు/ఆప్షన్లు తీసుకోవడం ఏంటి స్థలాలు చూపించకుండా ఆప్షన్లా?






**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు 25;**

పోలవరం నిర్వాసిత కుటుంబాలకు తాడ్వాయి, తిరువూరు వంటి ప్రాంతాలలో పునరావాసం కల్పిస్తామని చెబుతున్న అధికారులు, నిర్వాసితులకు క్షేత్రస్థాయిలో స్థలాలను చూపించకుండా కేవలం మ్యాప్‌లు చూపించి సంతకాలు/ఆప్షన్లు తీసుకోవడంపై స్థానిక విఆర్ పురం నిర్వాసిత ప్రజలు మండిపడుతున్నారు."మా జీవితాలు, మా భవిష్యత్తుపై నిర్ణయం తీసుకునే హక్కు మాకు లేదా? అధికారులు ఎక్కడికి పొమ్మంటే అక్కడికి వెళ్లాలా?" అని పోలవరం ప్రాజెక్ట్ వీఆర్ పురం మండల నిర్వాసితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభ నిర్వహించకుండా, కేటాయించే స్థలాలను నేరుగా చూపించకుండా పునరావాస ఆప్షన్లు తీసుకోవడంపై నిరసన వ్యక్తమవుతోంది.

**బొర్ర సూరిబాబు (వడ్డిగూడెం కాలనీ)**

"తడ్వాయిలో పునరావాసం అంటున్నారే తప్ప, ఇప్పటివరకు అక్కడ స్థలం గానీ, గ్రామం గానీ చూపించలేదు. మ్యాప్‌లో చూపించి నిర్ణయం తీసుకోమంటే ఎలా?" అని నిర్వాసితుడు వాపోతున్నాడు.

**గూటాల రవికుమార్ (వడ్డిగూడెం కాలనీ)**

"గ్రామస్తుల నిర్ణయం లేకుండా, గ్రామసభ పెట్టకుండా అధికారులే ఏకపక్షంగా పునరావాసం ఖరారు చేయడం ఇది న్యాయమేనా?

అధికారుల తొందరపాటు నిర్ణయాల వల్ల, నివాసాలు, జీవనోపాధి కోల్పోతున్న నిర్వాసితులు శాశ్వతంగా నష్టపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం పునరావాసం జరగాల్సిందేనని, నిర్వాసితులకు ప్రతిపాదిత పునరావాస స్థలాలను నేరుగా చూపించాలనీ, చట్ట ప్రకారం ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, నిర్వాసితుల సంపూర్ణ సమ్మతి తీసుకోవాలనీ, పునరావాస ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, పాఠశాలలు, జీవనోపాధి అవకాశాలు స్పష్టంగా చూపించిన తర్వాతే ఆప్షన్ల ప్రక్రియ చేపట్టాలనీ, తమ భవిష్యత్తుతో ఆడుకోవద్దని, చట్టబద్ధంగా గ్రామసభలు నిర్వహించి స్థల పరిశీలన చేయించిన తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.

# హైవేపై రాకపోకలు నిలిపివేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు: రుద్రరాజు

**రాజోలు(మనసులోమాట)ఆగష్టు 25:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోటి గ్రామంలో హైవే పై రాకపోకలు నిలుపుదల చేయడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యులు రుద్రరాజు గోపాలకృష్ణ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. శివకోటి హైవేలో జరుగుతున్న టవర్ నిర్మాణపరులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైవే రోడ్డు పై 132 కె.వి విద్యుత్ తీగలు కిందకి వేలాడుతుండడంతో పెద్ద వాహనాలు వెళ్లేటప్పుడు ఇబ్బంది ఉంటుందని, ప్రస్తుతం రాకపోకలు నిలుపుదల చేశారు. చించినాడ బ్రిడ్జి పనులు నిమిత్తం దాదాపు ఏడాదిపైగా పారి వాహనాలు నిలిపివేశారు. బ్రిడ్జి నిర్మాణం పనులు చేస్తున్నప్పుడే 132 కెవి పనులు చేసి ఉంటే ఇప్పుడు ఇబ్బంది ఉండేది కాదన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయి భారీ వాహనాలకు అనుమతి ఇచ్చిన సమయంలో హైవే నిర్బంధించడంపై ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రోడ్ క్రాసింగ్ టవర్లలో ఒక టవరు పిల్లర్ల పని పూర్తయింది అన్నారు. రెండవ టవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏపీ ట్రాన్స్ కో, ఎన్ హెచ్ ఆర్ అండ్ బి సమన్వయంతో కలిసి పనిచేసి హైవే పై రాకపోకలను వెంటనే పున రుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



మనసులోమాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# నాలుగేళ్ల బాలుడి ప్రాణాల కోసం.. విద్యార్థులు రూ 65 వేల సహాయం

**మండపేట (మనసులో మాట) ఆగస్టు 25:**

బుడిబుడి అడుగులతో అమ్మానాన్నల ఒడిలో ఆడుకుంటూ, తోటి చిన్నారులతో ఆనందంగా గడపాల్సిన నాలుగేళ్ల వయసు. కానీ విధి ఆ చిన్నారిపై పగబట్టినట్లైంది. రోడ్డు ప్రమాదం రూపంలో వచ్చిన పెను విషాదం ఆ బాలుడిని నెలల తరబడి మంచానికే పరిమితం చేసింది. విధి వక్రీకరించి ప్రాణాలతో బయటపడినా పూర్తిగా కోలుకోని పరిస్థితిలో వైద్యం కొనసాగుతోంది. కన్న కొడుకును ఎలాగైనా కాపాడుకోవాలన్న తపనతో తల్లిదండ్రులు ఉన్నదంతా అమ్ముకున్నారు. అప్పులు చేశారు. ఇప్పటి వరకు సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. అయినా తమ బిడ్డను సాధారణ స్థితికి తీసుకురావాలన్న ఆశను మాత్రం వదులుకోలేదు. మండపేట పట్టణంలోని గొల్లపుంత కాలనీకి చెందిన సాల నాగరాజు, ఆయన భార్య



దంపతులకు శ్రీలక్ష్మీ అనే నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. గతేదాది డిసెంబరులో తల్లిదండ్రులు బాలుడిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని పట్టణంలో పనిమీద వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం వెనుక టైర్ ఒక్కసారిగా పేలిపోవడంతో అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో బాలుడు ఎగిరి పడటంతో తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారిని తల్లిదండ్రులు హుటాహుటిన రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాలుడు కోమాలోకి వెళ్లాడని, స్పృహలోకి రావడానికి నెలలు పట్టవచ్చని తెలిపారు. అయినా తల్లిదండ్రులు వెనుకడుగు వేయలేదు. తమ కళ్ల ముందే పెరిగిన బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలన్న తపనతో నెలల తరబడి ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులోనే వైద్యం అందిస్తూ వచ్చారు. చికిత్స కోసం ఇప్పటికే సుమారు రూ.25 లక్షలు ఖర్చు చేశారు. ఉన్న ఆస్తులు అమ్ముకోవడంతో పాటు అప్పులు చేసి మరీ కుమారుడి ప్రాణాలను నిలబెట్టుకునేందుకు పోరాడుతున్నారు. ప్రస్తుతం కూడా బాలుడికి వైద్యం కొనసాగాల్సి ఉండటంతో మరింత ఆర్థిక సాయం అవసరమైంది.

# రేపు మిలద్ ఉన్ నబీ వేడుకలు



- మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ జయంతి....
- మండపేట లో శాంతి ర్యాలీ....

**మండపేట (మనసులో మాట) ఆగస్టు 26:**

మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి జయంతి వేడుకలు రేపు బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. మిలాద్ఉన్నబీ దయామయ ప్రవక్త జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. మిలాద్ఉన్నబీ, ఈద్ఎమిలాద్, మౌలిద్ అని కూడా పిలుస్తారు. ఇస్లాం లో చివరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పుట్టినరోజును పురస్కరించుకుని జరుపుకునే పవిత్ర దినం. ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం మూడవ నెల అయిన రబీఉల్అవ్వల్ నెల 12వ తేదీన ఈ పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది 2026 లో మిలాద్ఉన్నబీ ఆగస్టు 26, బుధవారం నాడు వస్తుంది. ఇది 1448 హిజ్రీ సంవత్సరంలో 12 రబీ ఉల్ అవ్వల్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుఅధికారిక సెలవు దినంగా ప్రకటించాయి.

# మొక్కజొన్న బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలి.....

- ఏపీ కౌలు రైతు సంఘం డిమాండ్

**చింతలపూడి ( మనసులో మాట) ఆగస్టు 25:**

సిపి స్వీట్ మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల చేయాలి ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లింగపాలెం మండలం బోగోలు గ్రామపంచాయతీ శివారు వెంకటాపురం గ్రామంలో సిపి సీడ్ మొక్కజొన్న వేసిన రైతులు ఆర్గనైజర్ చెప్పిన దానికి పండిన పంటకు చాలా వ్యత్యాసం వచ్చిందని ఆర్గనైజర్ ఎకరానికి నాలుగు టన్నులు పండుతుందని చెప్పగా ఈ సీడ్ అరటను మాత్రమే పండిందని సీడ్ ఆర్గనైజర్ పసుగంటి. వీరభద్రరావు రైతులను మోసగించాదని కొంతమంది రైతులకు టన్నున్నర పండిందని కనీసం వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా ఆర్గనైజర్



ఈరోజు రేపు అని గడుపుతున్నాడని సిపి సీడ్ మొక్కజొన్న పొత్తులు విరిసిన కనీసం కూలీలకు డబ్బులు కూడా ఇవ్వలేదని,ఈ విషయంపై చర్య తీసుకోవాలని చింతలపూడి అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు కి సిపి సీడ్ మొక్కజొన్న రైతులు వినతిపత్రం సమర్పించారు. సిపి సీడ్ మొక్కజొన్న తో పాటు సింజంట కంపెనీ ఆర్గనైజర్ మన్నే ప్రసాద్ కూడా రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చాలా ఉన్నాయని అవి కూడా ఇప్పించాలని వీరు ఏడి కి విన్నవించారు.ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంతా. కృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి.బాబు, ఏపీ రైతు సంఘం నాయకులు తక్కిలపాటి. ప్రసాదరావు, ఆచంట.నాగేశ్వరావు మారిన సతీష్ సిపి సీడ్ మొక్కజొన్న బాధితులు మద్దిపాటి.వెంకటేశ్వరరావు, బొంత.లింగారావు, బొంత. సుధాకర్, బొప్పన. వెంకటేశ్వరరావు, బొంత. బాబురావు తదితరులు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ సంపర శ్రీనివాస్ మృతి

- పలువురి సంతాపం...

**మండపేట (మనసులో మాట) ఆగస్టు 25**



కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామానికి చెందిన సంపర లక్ష్మి నరసింహ భాస్కర్ శ్రీవాసచార్యులు( శ్రీనివాస్) ఆకస్మికంగా మృతి చెందారు. మూడేళ్ల క్రితం ఈయన కి బ్రెయిన్ సర్జరీ చేశారు. అప్పటి నుండి ఇంటి వద్దే ఉంటున్నారు. ఈ నేపద్యంలో ఆరోగ్యం క్షీణించి అంగర లోని ఆయన స్వగృహం లో మృతి చెందారు. ఈయనకు భార్య వెంకటసూర్య శేష లక్ష్మీ తాయారు,కుమార్తు వాసుదేవ నాగ సాయి సుమంత్ భాస్కర్, కుమార్తె సీతా శ్రీ రమ్య ఉన్నారు. కుమార్తె కు వివాహం అయింది. శ్రీనివాస్ విలువలకు కట్టుబడి జర్నలిజం లో పనిచేశారు. తొలిరోజుల్లో స్థానిక లోకల్ దిన పత్రికలో పని చేశారు. అనంతరం వార్త లో చేశారు. 2002 నుండి కపిలేశ్వరపురం మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా దీర్ఘకాలం పనిచేశారు. తర్వాత ఆంధ్రప్రభ, సాక్షి పత్రికల్లో పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఏపీ యూ డబ్ల్యూ జె రాష్ట్ర ఉపాధ్యక్షులు కె స్వాతి ప్రసాద్, ఏపీ డబ్ల్యూ జె జిల్లా ఉపాధ్యక్షులు కోసూరి అప్పారావు, రామచంద్రాపురం డివిజన్ ఏపీయుడబ్ల్యూజే అధ్యక్షులు టపా రామకృష్ణ యూనియన్ సీనియర్ నాయకులు ఐ జె యూ మాజీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, యూనియన్ నాయకులు యార్లగడ్డ ప్రసాద్,ఆంధ్రజ్యోతి గోపి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబ సభ్యులు కు తమ సానుభూతి తెలియజేశారు.

# అఖండ గోదారిని ఆరాధించేలా పుష్కరాలు

**మనసులో మాట రాజమహేంద్రవరం, ఆగస్టు 25 :**

ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక చింతన మమేకమయ్యేలా గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గోదావరి పవిత్రతకు భంగం వాటిల్లకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని సూచించారు. వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా రూ.4,026 కోట్లతో చేపట్టిన 4,932 పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. పుష్కరాలకు 10నెలల సమయం మాత్రమే ఉన్నందున పనులను వేగంగా ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.899 కోట్లను ఆర్థిక శాఖ కేటాయించినట్లు అధికారులు తెలిపారు. అవసరమైన నిధుల సమీకరణతో పాటు కేంద్ర సాయం పొందాలని సీఎం సూచించారు. 2015 మహా పుష్కరాల్లో సుమారు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేయగా, 2027లో 8 నుంచి 10 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. రోజుకు కోటి మంది వరకు వచ్చే అవకాశం ఉండటంతో 440 ఘాట్లను సిద్ధం చేస్తున్నా



రు. ఇప్పటికే ఉన్న 259 ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు 181 కొత్త ఘాట్లను నిర్మించనున్నారు.

**ఆలయాల అనుసంధానంతో టూరిజం సర్క్యూట్**

పిఠాపురం శక్తిపీఠం, నాలుగు పంచారామ క్షేత్రాలు, ద్వారకా తిరుమల, అన్నవరం, వాడపల్లి, అంతర్వేది తదితర ఆలయాలను అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. పుష్కర భక్తులకు ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పించేందుకు హోమ్‌స్టేలను ప్రోత్సహించాలని, హోటళ్లకు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని ఆదేశించారు. పుష్కర ఘాట్లకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసి ఆరు జిల్లాల్లో రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, వంతెనల సామర్థ్యాన్ని పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. గోదావరిలోకి మురుగునీరు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



**ఏఐతో రద్దీ నియంత్రణ**

భద్రత, రద్దీ నిర్వహణ కోసం ఏఐ ఆధారిత క్రౌడ్ అనలిటిక్స్, సీసీటీవీ మానిటరింగ్, డ్రోన్ సర్వైలెన్స్, క్యూఆర్ ఆధారిత వాహన గుర్తింపు వంటి సాంకేతికతను వినియోగించనున్నారు. వైద్య సేవల కోసం అంబులెన్స్‌లు, ఫస్ట్‌ఎయిడ్ కేంద్రాలు, మెడికల్ క్యాంపులతో పాటు 30 తాత్కాలిక ఫీల్డ్ ఆస్పత్రులు ఏర్పాటు చేయనున్నారు. గోదావరి పరీవాహక ప్రాంతంలోని 260 గ్రామ పంచాయతీల్లో 50 పంచాయతీలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేయనున్నారు. పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించేందుకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను వినియోగించడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు. నదిలో భక్తుల భద్రత కోసం 2,697 రెస్క్యూ బోట్లు, 8,955 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లను అందుబాటులో ఉంచనున్నారు.

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. ఆదే మా ఆదర్శం.. సంచలన తెలుగు దిన పత్రిక

# నేడు రాజమహేంద్రవరానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25:**



రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మంగళవారం సాయంత్రం రాజమహేంద్రవరానికి చేరుకోంటారు .ఈ పర్యటన సందర్భంగా రాజమహేంద్రవరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు క్వారీ మార్కెట్ వద్ద ఉన్న తూర్పుగోదావరి జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించే బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 27వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే దిశా సమావేశంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొంటారు.

# లింగ నిర్ధారణ, బాల్య వివాహాల చట్టాలపై అవగాహన






**నూజివీడు(మనసులో మాట) ఆగస్టు 25:**

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గర్భధారణ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం(పిసి, పిఎన్ డీటీ) సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షల పై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు పరిపూర్ణమైన ఆరోగ్యవంతులుగా ఉండేందుకు అన్ని సలహాలు సూచనలు అందించాలన్నారు. బాల్యవివాహాలు, ఫోక్సో చట్టాలు, శిక్షలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన పెంపొందించాలన్నారు. చట్టాలను అతిక్రమించి బాల్య వివాహాలు నిర్వహిస్తే ఏ విధమైన శిక్షలకు గురి అవుతారో వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూజివీడు డిఎస్పి కేవీవిఎన్వి ప్రసాద్ చట్టాలను వివరించారు. సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలు ఇప్పటికీ రెడ్ మార్క్ పరిధిలో ఉన్నాయన్నారు. నేటికీ బాల్యవివాహాల పట్ల అవగాహన లేక దురాగతాలు కొనసాగుతున్నయని విచారం వ్యక్తం చేశారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్టాలను వివరించడం ద్వారా, బాల్యవివాహాల నుండి బాలికలను రక్షించవచ్చు అన్నారు. అందుకోసం పోలీసు సిబ్బంది రక్షణ కల్పించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మావతి, ఏఎన్ఎం, అంగన్వాడి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే వాటర్ ట్యాంక్ శ్లాబ్ కూలింది

- సమగ్ర విచారణ జరపాలని నక్కెళ్ళ శ్రీనివాస్ డిమాండ్.

**తుని (మనసులో మాట) ఆగష్టు 25.**





అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఆర్అండ్ఆర్ కాలనీలో సుమారు 2 లక్షల కిలోలీటర్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే కాంక్రీట్ శ్లాబ్ కూలిపోయి ప్రమాదం జరిగిందని అనకాపల్లి జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చందక రామకృష్ణ, తుని సీఐటీయూ నాయకులు నక్కెళ్ళ శ్రీనివాస్ ఆరోపించారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపడుతున్నప్పటికీ, నిర్మాణ నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాల్సిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, ఉన్నతాధికారులు సరైన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో కాంక్రీట్ శ్లాబ్ కూలిపోవడంతో ఇద్దరు కార్మికులు శిథిలాల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం . కాకినాడ జిల్లా తుని మమత హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తుని మండలం ఉప్పరగూడెంకు చెందిన షేక్ నబీన్, జగ్గంపేట మండలం జగ్గంపేటకు చెందిన ఆదిశంకర్ లను చందక రామకృష్ణ, నక్కెళ్ళ శ్రీనివాస్ పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఉపయోగించిన మెటీరియల్ నాణ్యత, కాంక్రీట్ మిశ్రమం, శ్లాబ్ నిర్మాణ పద్ధతి, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్ర సాంకేతిక విచారణ జరపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత కాంట్రాక్టర్‌పై, అలాగే నిర్మాణ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా నిర్మాణ పనులు చేపట్టకుండా ప్రతి దశలో నాణ్యత, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత వహించి, క్షతగాత్రులైన కార్మికులకు మెరుగైన వైద్యం, తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని చందక రామకృష్ణ, నక్కెళ్ళ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# అఖండ గోదావరి పుష్కరాలు 2027ను పటిష్ఠ ప్రణాళికతో విజయవంతంగా నిర్వహించాలి

- శాఖల సమన్వయంతో భక్తులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట )ఆగస్టు 25**





అఖండ గోదావరి పుష్కరాలు2027ను అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో నిర్వ హించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో ముందస్తు,పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుష్కరాల ప్రత్యేక అధికారి జి.వీర పాండ్యన్ అమరావతి నుండి అఖండ గోదావరి పరివాహక ప్రాంతానికి సంబంధించిన ఆరు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అఖండ గోదావరి పుష్కరాలు 2027 నిర్వ హణ కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లు, శాఖల మధ్య సమన్వయం, భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతు లు, పర్యాటక అభివృద్ధి, సర్క్యూట్ టూరిజం, హోమ్‌స్టేలు, స్నానం దానం పితృతర్పణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రకృతిని ఆరాధించడం, నదులను పూజించే భారతీయ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, పర్యాటక సాంస్కృతిక ప్రాధాన్యత, జాతీయ భావన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి పుష్కరాల ఏర్పాట్లపై పలు కీలక సూచ నలు చేశారు. జిల్లా పరిధిలోని గోదావరి నదీ తీర ప్రాంతాల్లో ప్రధాన ఘాట్లను గుర్తించి,భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే సమకూర్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో గోదావరి తీర ప్రాంతాల్లో ఐదు ప్రధాన ఘాట్లను అన్ని వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా గోదావరి కాలువల వెంబడి జిల్లాలోని 9 మండలాల్లో 82 సీకేటగిరీ ఘాట్లను గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా ఘాట్ల వద్ద భక్తుల రాకపోకలు,భద్రత,పారి శుద్యం తాగునీరు, విద్యుత్,వైద్య సేవలు, మరుగు దొడ్లు,పార్కింగ్, రహదారి సౌకర్యాలు తదితర అంశాలను దృష్టి లో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఘాట్ల వద్ద బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు, అవసరమైన చోట్ల అప్రోచ్ రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలు తదితర మౌలిక వసతులను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల నుంచి భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకునేలా రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన చోట్ల దిశా నిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు.రాజమండ్రి కాకినాడ కాలువ రోడ్డు, తదితర మార్గాలను పుష్కరాల సమయంలో పెరిగే భక్తుల రద్దీకి అనుగుణంగా తీర్చి దిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్రౌడ్ మేనేజ్ మెంట్‌కు ప్రత్యేక కార్యాచరణ పుష్కర ఘాట్ల వద్ద భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున క్రౌడ్ మేనేజ్ మెంట్, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్, అత్యవసర పరిస్థితుల నిర్వహణకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. భక్తుల రాక పోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు అత్యవసర సేవలకు ప్రత్యేక మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఘాట్ల వద్ద మహిళలు, వృద్ధులు,చిన్నారులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలురూపొందించాలని ,అవసరమైన చోట్ల సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సర్క్యూట్ టూరిజం అభివృద్ధి కి చర్యలు గోదావరి పుష్కరాలను ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు,చారిత్రక, సాంస్కృతిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా సర్క్యూట్ టూరిజం ప్లాన్ రూపొందించాలని పర్యాటక శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల సమన్వయంతో సమగ్ర ప్రణాళిక అఖండ గోదావరి పుష్కరాలు 2027 నిర్వహణకు సంబంధించి ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన పనులను స్పష్టంగా గుర్తించి కాల పరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయం తో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు.పుష్కరాలకు వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన,సౌకర్య వంతమైన,ఆధ్యాత్మిక అనుభూతిని కల్పించ డమే లక్ష్యంగా ఏర్పాట్లు ఉండాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి. తిప్పే నాయక్, జడ్పీ సీఈఓ వి.వి.ఎస్.లక్ష్మణరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ మహమ్మద్ అబ్దుల్ మతీన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. అనిత, జలవనరుల శాఖ ఇంజనీర్లు,పోలీసు ఉన్నతాధికారులు ,ఇతర సంబంధిత శాఖల అధి కారులు పాల్గొన్నారు.

మనసులో మాట

# నిడదవోలులో రూ.3.69 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు పనులు శరవేగం

- డిసెంబర్ నాటికి పనుల పూర్తికి చర్యలు
- సెప్టెంబర్ 6 నుండి నిడదవోలులో ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ హాల్ట్
- మోడల్ జంక్షన్‌గా నిడదవోలు రైల్వే స్టేషన్..
- కేంద్ర, రాష్ట్రాల సహకారంతో కల్పించిన అధునాతన సదుపాయాలు పరిశీలించిన మంత్రి దుర్గేష్





**నిడదవోలు (మనసులో మాట) ఆగష్టు 25**

మునుపెన్నడూ లేని విధంగా నిడదవోలు పట్టణ రూపురేఖలను మారుస్తున్నామని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ రోడ్లు నిర్మిస్తూ పుష్కరాల నాటికి నిడదవోలును సుందర నందనవనంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.సోమవారం నిడదవోలు పట్టణంలోని చినకాశీరేవు, బాసివిరెడ్డిపేట ప్రాంతాలలో గోదావరి పుష్కరాలు 2027 పనుల కింద పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అదే విధంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా పర్యాటక శాఖ ద్వారా జరుగుతున్న పనులను స్వయంగా పర్యవేక్షించారు. తొలుత గోదావరి పుష్కరాలు 2027 ప్రత్యేక గ్రాంట్ రూ. 35 లక్షల వ్యయంతో 2వ, 3వ వార్డులలో అన్నపూర్ణ నగర్ నుండి చినకాశీరేవు వరకు 730 మీటర్ల పొడవునా మెటల్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.. ప్రస్తుతం మట్టిరోడ్డుగా ఉన్న దీనిని మెటల్ రోడ్డుగా మార్చడం ద్వారా చినకాశీరేవు, హిందూ శ్మశానవాటికకు రాకపోకలు సులువవుతాయని, అమృత్ 2.0 కింద పట్టణానికి తాగునీరు అందించే నీటిసేకరణ బావి నిర్మాణానికి మరియు పుష్కర భక్తులకు ఇది ప్రధాన అనుసంధాన రహదారిగా ఉపకరిస్తుంది అని అన్నారు. అనంతరం 11వ వార్డులోని రైల్వే స్టేషన్ రోడ్డులో రూ. 1.34 కోట్ల వ్యయంతో నిర్మించిన 265 మీటర్ల సీసీ రోడ్డు, 500 మీటర్ల డ్రెయిన్ మరియు 9 పోల్స్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవ ఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు.రైలు మార్గం ద్వారా నిడదవోలు జంక్షన్‌కు చేరుకునే పుష్కర భక్తులకు, చినకాశీరేవు ఘాట్‌కు వెళ్లే యాత్రికులకు మరియు రాజమహేంద్రవరం వైపు నుండి వచ్చేవారికి ఈ డివైడర్ రోడ్డు మరియు లైటింగ్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఆ తర్వాత వివిధ శాఖల అధికారులతో కలిసి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చినకాశీరేవులోని శివాలయాన్ని సందర్శించారు. త్వరలోనే నిధులు సమకూర్చి సంబంధిత ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే లక్షలాదిమంది భక్తులకు అత్యుత్తమ మౌలిక వసతులు కల్పించేందుకు రూ. 7 కోట్లతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపడుతున్నామని వెల్లడించారు. అందులో భాగంగా రూ. 2.50 కోట్ల వ్యయంతో నిడదవోలులోని 11 ప్రధాన ఘాట్లను ఆధునికీకరించి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు.రూ.1.45 కోట్ల అంచనాతో ప్రధాన రహదారులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు , రూ. 20 లక్షలతో భక్తుల వాహనాల నిలిపివేతకై 6 విశాలమైన పార్కింగ్ ఏరియాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ. 1 కోటి వ్యయంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనుల్లో భాగంగా 34 టాయిలెట్ల నిర్మాణం, రూ. 90 లక్షలతో సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు, రూ. 50 లక్షలతో నిడదవోలు పట్టణ వ్యాప్తంగా సెంట్రల్ విద్యుత్ దీపాలంకరణ, రూ. 45 లక్షలతో తాగునీటి సరఫరా కోసం 2 బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు.రూ.30 లక్షలతో చినకాశీరేవు వద్ద భక్తులకు త్రాగునీటి సౌకర్యంతో పాటు స్నానాలకు షవర్స్, రూ.1.25 కోట్లతో పిండ ప్రదానం షెడ్లు, ఘాట్ల ఆధునికీకరణ, రూ.30 లక్షలతో ఫ్లోరింగ్, రివర్ ఫ్రంట్ పార్క్ అభివృద్ధి తదితర పనులు చేస్తున్నామన్నారు. చినకాశీరేవు వద్ద రూ.4.47 కోట్ల రైల్వే నిధులతో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

**అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో భాగంగా రూ. 3.69 కోట్లతో టూరిజం హబ్ గా నిడదవోలు**

కేంద్ర ప్రభుత్వ నిధులు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ. 3.69 కోట్ల అంచనాతో నిడదవోలు ప్రాంతాన్ని అఖండ గోదావరి ప్రాజెక్టులో అంతర్భాగం చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యంగా చినకాశీరేవులోనిమూడు ఘాట్లలో పర్యాటక శాఖ ద్వారా శాస్కి స్కీమ్ లో భాగంగా రూ. 24 లక్షలతో దివ్యమైన 'గోదావరి హారతి' నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శెట్టిపేట వద్ద గోదావరి కెనాల్‌లో బోటింగ్, వేసైడ్ రెస్టారెంట్, చిన్నారులకు ప్లే జోన్, పచ్చదనంతో కూడిన గ్రీనరీ,లిఫ్ట్ సౌకర్యంతో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా శెట్టిపేట వద్ద 'టూరిజం హరిత రిసార్ట్స్' ఏర్పాటుతో పాటు చినకాశీరేవులోని పలు దేవాలయాల ఆధునికీకరణ, తిమ్మరాజుపాలెంలోని కోటసత్తెమ్మ ఆలయంలో భక్తులకు వసతి సౌకర్యాలతో పాటు అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టి కలిగిన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ విశేష భాగస్వామ్యంతో నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని 7 ప్రధాన ఘాట్లతో పాటు ఇరిగేషన్ శాఖతో చర్చించి ఖండవల్లి, మల్లేశ్వరం ఘాట్లను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.చినకాశీరేవును దివ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా, నిడదవోలును సుందర పర్యాటక నిలయంగా మారుస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

**అధునాతన సౌకర్యాలతో మోడల్ స్టేషన్‌గా నిడదవోలు రైల్వే జంక్షన్**

నిడదవోలు రైల్వే జంక్షన్‌ను ప్రయాణికులకు అత్యాధునిక మౌలిక వసతులతో అందుబాటులోకి తీసుకువస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిడదవోలు రైల్వే స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు మరియు ఇతర ప్రజా సౌకర్యాలను మంత్రి దుర్గేష్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్కలేటర్‌పై ప్రయాణించి స్టేషన్ అంతటా కలియ దిరిగి అధికారులతో మాట్లాడారు.నిడదవోలు పట్టణం పరిసర ప్రాంత ప్రజలకు రైల్వే జంక్షన్ అత్యంత కీలకమైన కేంద్రమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ప్రత్యేక చొరవతో రైల్వే స్టేషన్‌కు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్డు అభివృద్ధి, ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, ఆకర్షణీయమైన సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లతో రైల్వే స్టేషన్ పరిసరాలు పట్టణానికే శోభ తెచ్చేలా మారుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు.చుట్టుపక్కల అనేక గ్రామాలు, మండలాల ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిడదవోలు జంక్షన్‌లో ప్రధాన ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఇప్పటికే రైల్వేశాఖ ఉన్నతాధికారులతో చర్చలు జరిపినట్లు వెల్లడించారు.లోక్‌మాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ రైలు నిడదవోలు స్టేషన్‌లో ఆగేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని సెప్టెంబర్ 6వ తేదీన ఈ రైలుకు స్వయంగా జెండా ఊపి ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు. విజయవాడ భువనేశ్వర్ మార్గంలో నడిచే జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలును నిడదవోలులో నిలపడం ఇక్కడి ప్రయాణికులకు అత్యంత ఆవశ్యకమని, దీనిపై రైల్వే శాఖకు ఇప్పటికే అధికారికంగా విజ్ఞప్తి చేశామని, త్వరలోనే సానుకూల నిర్ణయం రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు రైల్వే అధికారులు పాల్గొన్నారు



# భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ ఆధ్వర్యంలో

- రైతులకు అవగాహన సదస్సు

**ఏలేశ్వరం (మనసులో మాట) ఆగష్టు 25**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా భూమిపుత్ర కిసాన్ రాష్ట్ర అధ్యక్షుడు పేముల మోజేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మోజేష్ మాట్లాడుతూ. రైతులు పంట అధిక దిగుబడి ఇచ్చేందుకు ఆర్గానిక్ ఎరువులు వాడితే బాగుంటుందని, రైతులకు కేంద్రం ద్వారా వచ్చే సబ్సిడీ లోన్స్ ను కమిటీ సభ్యుల ద్వారా అవగాహన కల్పించి లోన్స్ ఇచ్చే ఏర్పాటును చేయడం జరుగుతుందన్నారు.అలాగే గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని రైతులకు తెలియజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భూమిపుత్ర కిసాన్ వాహిని సేవా కమిటీ రాష్ట్ర నాయకులు దాకే వెంకటేశ్వరరావు, చల్ల రమేష్, మాచారి నాగమృత్యుంజయ శర్మ, మల్లాడి రవికుమార్, బాధ మోహన్రావు, జీవి సత్య నారాయణ,కృష్ణారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు



మనసులోమాట

# నన్నయ వర్సిటీకి సిమెంట్ బెంచ్ లు బహుకరించిన



- **రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ**

**రాజానగరం (మనసులో మాట) ఆగష్టు 25**

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ వారు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి 30 సిమెంటు బెంచీలను బహుకరించారు. మంగళవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ నాయకులతో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సిటీ వారు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఎదురుగా చెరువు సమీపంలో ఆహ్లాదకరమైన స్థలంలో రోటరీ క్లబ్ వారు అందించిన సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ప్రగతి కార్యక్రమాలు విశ్వవిద్యాలయంలో నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు భాస్కరరామ్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థిగా, రొటీరియన్ గా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీకి మెడికల్ అంబులెన్స్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నాయకులను విసి ఆచార్య ప్రసన్న శ్రీ సన్మానించి నన్నయ జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి, రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ప్రెసిడెంట్ పుట్టా రాజేంద్ర, సెక్రటరీ కల్లూరి రాంబాబు, పూర్వ అధ్యక్షులు కాశీ విశ్వేశ్వర రావు, సి.పి.రెడ్డి, భాస్కర్ రామ్, పి.వి.ఎస్.ఎస్. దొరబాబు, పూర్వ సెక్రటరీ చంద్రశేఖర్, రొటీరియన్స్ రత్న, డా.కె.రమణేశ్వరి, ఆచార్య పి.సురేష్ వర్మ,విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ నారే వాసు కి ఆత్మీయ వీడ్కోలు



**రంపచోడవరం ( మనసులో మాట) ఆగస్టు 25**

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా తన సేవలను అందిస్తూ, ఎంతోమంది రోగులకు కౌన్సెలింగ్ ద్వారా అండగా నిలిచిన కౌన్సిలర్ నారే వాసు కి ఈరోజు ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. వాసు రాజమండ్రి ప్రభుత్వ టీచింగ్ హాస్పిటల్‌లోని డీఅడిక్షన్ సెంటర్‌లో ఉద్యోగం లభించిన సందర్భంగా ఈ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గత రెండు సంవత్సరాలుగా అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆయన అందించిన సేవలు, రోగుల పట్ల చూపిన ఆప్యాయత, అంకితభావం మరియు సహకారం ఎప్పటికీ మరువలేనివి.కొత్త బాధ్యతల్లో కూడా ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజానికి మరెన్నో సేవలు అందించాలని అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు సిబ్బంది మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

# మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాల సమర్పణ





- **పెంటపల్లి గ్రామంలో వైభవంగా బోనాల పండుగ**

**గోకవరం, (మనసులో మాట) ఆగష్టు 25 :**

గోకవరం మండలం రంపయర్రంపాలెం పంచాయతీ పరిధిలోని పెంటపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 4వ వార్షికోత్సవం, 5వ జాతర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటపల్లి గ్రామానికి చెందిన యువతులు, చిన్నారులు, మహిళలు, గ్రామ ఆడపడుచులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్త మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకుని అమ్మవారి నామస్మరణ చేస్తూ గ్రామ పుర వీధుల్లో భక్తి పారవశ్యంతో ఊరేగింపుగా సాగారు. డప్పు వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ బోనాల ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. అమ్మవారి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ బోనాలను సమర్పించి మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాల్లో శాంతి నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.

బోనాల సమర్పణ సందర్భంగా పెంటపల్లి గ్రామం మొత్తం భక్తి వాతావరణంతో నిండిపోయింది. మహిళల భక్తి నృత్యాలు, అమ్మవారి నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన బోనాల ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. జాతర మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మరింత వైభవంగా కొనసాగుతుండటంతో పెంటపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది



# కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో కాంట్రాక్టు సిబ్బంది నిరసన**

**ఏలేశ్వరం (మనసులో మాట) ఆగష్టు 25**



కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో సిహెచ్‌సి బయట నిలబడి నిరసన తెలిపారు. అనంతరం ఏలేశ్వరం సిహెచ్సి సూపర్డెంట్ వి రమేష్‌కు వినతి పత్రం అందజేసి శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జంపా త్రిమూర్తులు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వం కోరారు. కాంట్రాక్టు ఉద్యోగుల 5 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.1,క్రమబద్ధీకరణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.2, విధి నిర్వహణలో మృతి చెందిన కాంట్రాక్టు ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.3, మృతుడి కుటుంబంలో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.4, ఉద్యోగులకు ఈపీఎఫ్, వైద్య సెలవులు, ఆరోగ్య కార్డుల సౌకర్యాలు కల్పించాలని కోరారు.5, కాంట్రాక్టు ఉద్యోగులకు బదిలీల సౌకర్యం కూడా కల్పించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 8వ వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని కాంట్రాక్టు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ జంపా త్రిమూర్తులు, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ మధు, ఐసిడిసి టెక్నీషియన్ రవి, ఎక్రే టెక్నీషియన్ రాజేష్, ఫార్మసిస్ట్ ముత్తయ్య స్టాఫ్ నర్సు ఏ దేవి, రజిని, పరిమళ, మెయిల్ నర్సింగ్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

# నూజివీడులో వ్యక్తి అదృశ్యం

**నూజివీడు(మనసులో మాట) ఆగష్టు 25:**

నూజివీడు పట్టణానికి చెందిన ఉప్పు రాఘవ (40) రెండు రోజుల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పట్టణ ఎస్సై కే నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిన రాఘవ తిరిగి రాకపోవడంతో తెలిసిన ప్రాంతాలు వెతికిన ఆచూకీ లభించలేదని, కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. వివరాలు తెలిస్తే 9398097012,9505455678 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.



మనసులోమాట

# తాటి వనం తీరానికి రక్షణ కవచం

- గ్రేట్ గ్రీన్ వాల్ రెండో అంచెలో తుపాను గాలి నిరోధక వ్యవస్థగా తాటి చెట్లు
- 5,499 హెక్టార్ల విస్తీర్ణంలో 55 లక్షల తాటి గింజలు నాటడం లక్ష్యం
- తాటి వనాల ఏర్పాటు ప్రక్రియలో ప్రజలంతా
- భాగస్వాములు కావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు





**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**

సుదీర్ఘ తీర ప్రాంతానికి సహజ రక్షణ కవచం ఏర్పాటు దిశగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న గ్రేట్ గ్రీన్ వాల్ సంకల్పంలో కీలకమైన తాటి వనాల ఏర్పాటు ప్రక్రియ మొదలయ్యింది. తాటి కాయల సీజన్ ప్రారంభం కావడంతో తాటి గింజల సేకరణ, నాటే కార్యక్రమానికి రాష్ట్ర అటవీ శాఖ శ్రీకారం చుట్టింది. గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రకృతి విపత్తుల సమయంలో గాలి నిరోధక వ్యవస్థగా తాటి వనాలు తీర ప్రాంత గ్రామాలకు తీవ్ర గాలుల నుంచి రక్షణ కల్పించ నున్నాయి.మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ఏర్పాటు ప్రక్రియలో తాటి వనాల ఏర్పాటుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

ఉప్పు నీరు, హోరు గాలులతో ఉండే తీర ప్రాంతాల కఠిన వాతావరణ పరిస్థితులకు తాటి చెట్టు అత్యంత అనుకూలమైన వృక్ష జాతి. ఉప్పు నేలలు, ఇసుక, బుసకతో కూడిన తీర ప్రాంత ఒండ్రు నేలల్లో సైతం పెరిగే సామర్థ్యం తాటి చెట్టుకు ఉంది. ఎత్తుగా పెరిగే జాతి కావడంతో బలమైన సముద్ర గాలులకు సహజ నిరోధక వ్యవస్థగా పని చేస్తుంది. అంతే కాదు బలమైన తాటి వేర్లు నేలను గట్టిగా పట్టి ఉండడం వల్ల తీర ప్రాంతాల్లో కోత నిరోధక వ్యవస్థగా కూడా ఉంటుంది. పక్షులు, కొన్ని రకాల సరిసృపాలకు ఆవాసంగా ఉండే తాటి చెట్లు జీవ వైవిధ్యానికి ప్రతీకగా ఉంటాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని కూడా తట్టుకోగల శక్తి తాటి చెట్టు సొంతం. అందుకే పవన్ కళ్యాణ్ రూపొందించిన మూడంచెల గ్రేట్ గ్రీన్ వాల్ ప్రణాళికల్లో మొదటి అంచె మడ అడవులకు, రెండో అంచె తాటి వనాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా తీర ప్రాంతం వెంబడి 5,499 హెక్టార్ల పరిధిలో తాటి వనాల ఏర్పాటును లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. అందుకు దాదాపు 55 లక్షల తాటి గింజలు అవసరం అవుతాయని అటవీ శాఖ భావిస్తోంది. ఈ ఏడాది తాటి కాయల సీజన్ మొదలైన నాటి నుంచి ఇప్పటి వరకు గ్రామీణ ప్రజలు, వివిధ వ్యవస్థల భాగస్వామ్యంతో 13 లక్షల తాటి గింజలు సేకరించారు. ఇప్పటికే 1 లక్ష 65 వేల తాటి గింజలను పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు, స్కూలు విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యం తో నాటే ప్రక్రియను రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో పూర్తిచేశారు. ఈ సీజన్‌లో పవన్ కళ్యాణ్ నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న బలమైన సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్టు ఆ శాఖ అధికారులు స్పష్టం చేశారు.తాటి గింజల సేకరణ, నాటడం, తాటి మొక్కల పెంపకం వంటి అంశాల్లో రాష్ట్ర అటవీ శాఖకు ప్రజలంతా సహకరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. మొలకెత్తే తాటి మొక్కల స్వీయ సంరక్షణ చర్యలు చేపట్టాలని, మొలకెత్తిన మొక్కల పైకి పశువులను తోలడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. విలువైన సహజ సంపదను కాపాడుకునే చర్యల్లో అటవీ శాఖ క్షేత్ర స్థాయి సిబ్బందికి సహకరించాలని కోరారు. స్థానిక ప్రజలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. తీర ప్రాంతాల వెంబడి అనుకూల ప్రదేశాల్లో శాస్త్రీయ పద్ధతిలో తాటి గింజల నాటాలని పేర్కొన్నారు.

గ్రేట్ గ్రీన్ వాల్‌తోపాటు 50 శాతం గ్రీన్ కవర్, పర్యావరణ పునరుద్ధరణ, రాష్ట్రంలో సహజ వనరుల పరిరక్షణ చర్యల్లో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



## ఆలమూరులో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట (మనసులో మాట) ఆగస్టు 26**



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంక్‌లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు ఉంటాయని, ప్రజలు ఈ బంకుల్లో పెట్రోల్ ఫిల్ చేయించుకుని పోలీస్ శాఖకు సహకరించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకు ప్రారంభోత్సవంలో ఆయన ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, కొత్తపేట జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి నరేష్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీసులు సంక్షేమం కోసం ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకులను ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## సాధిక్ ఖాన్‌ను కఠినంగా శిక్షించాలి

- ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**




పంచాయతీ రాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాధిక్ ఖాన్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ముస్లిం జేఏసీ కన్వీనర్ ఎండీ అస్గర్ డిమాండ్ చేశారు. బాధితుడైన ఏఈ కుటుంబానికి వారు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మంగళవారం కాకినాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సాధిక్ ఖాన్ చేసిన నేరపూరిత చర్యను యావత్ ముస్లిం సమాజం తీవ్రంగా ఖండిస్తోందని స్పష్టం చేశారు. సమాజంలో ఇటువంటి నేరాలకు పాల్పడే వ్యక్తులను స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని, నిందితుడిపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై బాధితులకు పూర్తి న్యాయం చేయాలని ఇప్పటికే జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమేనని, నేరం చేసిన వ్యక్తి ఏ మతానికి చెందినవాడైనా శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి చేసిన దుర్మార్గాన్ని సాకుగా చూపి మొత్తం ముస్లిం సమాజాన్ని నిందించడం, ఉగ్రవాదులుగా లేదా దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమో, వర్గాల మధ్య విభేదాలు సృష్టించడానికో ఇలాంటి సున్నితమైన అంశాలను అడ్డుపెట్టుకుని మత విద్వేషాలు రెచ్చగొట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

దశాబ్దాలుగా కాకినాడలో హిందూముస్లింలు ఎంతో ఐకమత్యంతో, సోదరభావంతో జీవిస్తున్నారని గుర్తుచేస్తూ శాంతి సామరస్యాలను కాపాడాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు యంత్రాంగం నిష్పాక్షికంగా వ్యవహరించి, తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేశారు

## నూతన పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతి నిచ్చిన

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు పుస్తక నిక్షిప్త కేంద్రం (బుక్ డిపాజిట్) కేంద్రాలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ (సాయిబాబు రాజు) కేశవరం, కాట్రేనిపాడు ,రాజుల పాలెం ,జువ్విగూడెం, పుస్తక నిక్షిప్త కేంద్రాలకు అనుమతులు ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా అనుమతులు తీసుకున్న పరిరక్షకులకు సాయిబాబు రాజు ఈ కేంద్రాలను పాఠకులకు గ్రామాల్లో యువత కు ఉపయోగపడేలా ఈ కేంద్రాలను అందుబాటులో ఉండేవిధంగా చూడాలని కేర్ టేకర్స్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రెటరీ కే జే ఎస్ ఎల్ కుమారి, కే కిషోర్, ఎం శ్రావ్య, సాయి తదితర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తాళ్ళరేవు గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో ముచ్చటించారు.



మనసులోమాట

# రేపు కలెక్టరేట్‌లో మినీ ఉద్యోగ మేళా

- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్

**అమలాపురం (మనసులోమాట) ఆగస్టు 25:**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 27వ తేదీ గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మినీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మహేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.

ఈ ఉద్యోగ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని తమకు అనుకూలమైన ఉద్యోగ అవకాశాలను పొందాలని కలెక్టర్ సూచించారు. యువత తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉద్యోగ మేళాలో ఇంటర్వ్యూలు ఉదయం 10.00 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.



వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ ఈ మినీ ఉద్యోగ మేళాలో వివిధ ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఉద్యోగ మేళాకు హాజరు కావచ్చని పేర్కొన్నారు.

19 నుంచి 28 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలను తీసుకుని ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. నెల్లూరు, బెంగళూరు, అనంతపురం ప్రాంతాల్లో పనిచేసేందుకు 300కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకు మంచి ఉద్యోగాన్ని సాధించుకోవాలని వికాస అధికారులు కోరారు.

## రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



**రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25**

రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి డాక్టర్లు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ **సర్వేంద్రియానాం నయనం ప్రధానం సమస్త** జ్ఞానేంద్రియాలలో కన్నులు అత్యంత ప్రధానమైనవి మరియు ముఖ్యమైనవి అని. మానవ శరీరంలో అన్ని ఇంద్రియాల కంటే దృష్టి శక్తి కలిగిన నేత్రాలు మనిషికి సమస్త లోకాన్ని చూపించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, విద్యార్థి దశలో కంటి చూపు చాలా అవసరమని,మనకు లభించే మొత్తం జ్ఞానంలో దాదాపు 80 శాతం దృష్టి ద్వారానే కలుగుతుందని,బాహ్య ప్రపంచాన్ని, రంగులను, రూపాలను అంచనా వేయడానికి కళ్ళు ఆధారం అని మిగతా ఇంద్రియాలకంటే కళ్లకు మెదడులో ఎక్కువ స్పేస్, ప్రాధాన్యత ఉంటుందని, అటువంటి కళ్ళకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ కళ్ళను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్లో ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రిన్సిపాల్ టివిడి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో కళ్ళను జాగ్రత్తగా కాపాడుకోవాలని, క్యారెట్, ఆకుకూరలు వంటి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉన్నప్పుడు అప్పుడప్పుడు కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని, తరచుగా చల్లని నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలని, ఏడాదికి ఒకసారైనా కంటి వైద్యుడిచే కళ్ళకు పరీక్షలు చేయించుకోవడం మంచిదని అన్నారు. మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్య బృందం డాక్టర్ టి సుధాకర్ డాక్టర్ కె అరుణ డాక్టర్ బి సాయి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## అమ్మవారి బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణి

**గోకవరం, (మనసులో మాట ) ఆగస్టు 25 :**

గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు కంబాల శ్రీనివాసరావుకు కోలాట నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ ఎడ్లబండిపై ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం ఆలయంలో ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి గ్రామంలో పండుగలు, జాతర ఉత్సవాలను మన సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు







## వైఎస్ఆర్సిపి కార్యకర్త కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

- బాధిత కుటుంబానికి వైఎస్ఆర్సిపి మండల నాయకులు 5వేలు ఆర్థికసాయం
- మృతుని కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని భరోసా

**వి.ఆర్.పురం.(మనసులోమాట) ఆగస్టు25;**

శ్రీరామగిరి గ్రామపంచాయతీ చొక్కానపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి అనారోగ్యంతో కాకినాడ హాస్పటల్ వద్ద చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మరణించడం జరిగినది. వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు అని వైయస్సార్సీపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు అన్నారు. మంగళవారం వైఎస్ఆర్సిపి మండల నాయకులు వారి ఇంటికి వెళ్లి భార్యా పిల్లలను పరామర్శించి ఆర్థికసాయంగా 5000 రూపాయలు బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా వి ఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి మండల నాయకులు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ సీనియర్ కార్యకర్త కృష్ణారెడ్డి చనిపోవడం బాధాకరమని, పార్టీలో చురుకుగా పనిచేసే కార్యకర్తని కోల్పోయామని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలానే వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అండగా ఉంటుందని ఏ ఆపద వచ్చిన ఆదుకుంటుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, ఐటీ వింగ్ అధ్యక్షులు ముత్యాల గౌతం ప్రభాకర్, మండల వైస్ ప్రెసిడెంట్ వడ్లాణపు రాజారావు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మండల నాయకులు జొన్నాడ నాగేశ్వరరావు, సొంది చిరంజీవి, నాలారపు లక్ష్మణరావు, నాలారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట

# నిరుద్యోగ యువతకు బృహత్తర పథకం

- ప్రతి నిరుద్యోగి బయోడేటా వెబ్ సైట్ లో ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తా
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (మనసులో మాట) ఆగస్టు 26:**



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న నిరుద్యోగులను గుర్తించి వారి విద్యార్హతను బట్టి పూర్తి బయోడేటాను సేకరించి ప్రత్యేక వెబ్ సైట్ లో పొందుపరుస్తామని, తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి నోటిఫికేషన్ వారికి చేరేలా చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 10,060 పోస్టుల జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ తో పాటు రాష్ట్రంలో రాబోయే భారీ పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. కాకినాడ గ్రీన్ ఎనర్జీ, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్ వంటి సంస్థల ద్వారా రాబోయే రోజుల్లో దాదాపు మూడు లక్షల ఉద్యోగాలు రానున్నాయని, వాటిలో అర్హతను బట్టి జగ్గంపేట యువతకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు.ఇవే కాకుండా ఉద్యోగం రాని వారికి స్వయం ఉపాధి అవకాశాలు కూడా వారి అర్హతను బట్టి కల్పించేలా ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.గతంలో జరిగిన మెగా డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 450 మందికి ఉచిత శిక్షణ ఇస్తే 350 మంది క్వాలిఫై అయ్యారని, 150 మంది ఉత్తీర్ణులై 30 మందికి ఉద్యోగాలు వచ్చాయని, జగ్గంపేట నియోజకవర్గం నుండి 112 మంది టీచర్ పోస్టులు సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా ఎక్కువ మంది నియోజకవర్గ యువత ఉద్యోగాలు సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ తో రాష్ట్రంలో పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని, ఆ అవకాశాలను జగ్గంపేట యువత అందిపుచ్చుకునేలా చేయడమే తన లక్ష్యమని అన్నారు. ప్రతి నిరుద్యోగి ఉద్యోగం సాధించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, కిర్లంపూడి ఎంపీడీవో హరికృష్ణ, గండేపల్లి ఎంపీడీవో హరికృష్ణ సత్య రెడ్డి,గోకవరం ఎంపీడీవో గోవిందు, నియోజకవర్గంలోని డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం

- పిల్లంక ఆలయానికి పూల మొక్కలు బహుకరణ

**తాళ్లరేవు (మనసులో మాట), ఆగస్టు 25:**



మండల పరిధిలోని పిల్లంక గ్రామంలో గౌతమి గోదావరి పుష్కర ఘాట్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ నిర్మాణ కర్త వేలూరి వెంకట కామేశ్వర శర్మ (కాశిబాబు) నేతృత్వంలో ఆలయ అర్చకులు కొండవీటి చందు, కొండవీటి సాయి స్వామివారి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ఇటీవల వివాహం జరిగిన నూతన దంపతులు అప్పల శ్రీవత్స వెంకట సత్య సాయి పవన్ గణేష్ భాస్కర శర్మ, నాగ లలిత యజ్ఞేశ్వరిలచే స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి కళ్యాణం జరిపించారు. అనంతరం సంతాన గోపాల స్వామి పూజను భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆలయానికి వివిధ రకాల పూల మొక్కలను అందజేశారు. ఈ ఆలయంలో నూతన దంపతులు ఎవరు కళ్యాణం చేయించుకున్నా ఆలయ ధర్మకర్తచే నూతన దంపతులకు స్వామివారి శేష వస్త్ర బహుకరణ, కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కమిటీ వారు ఏర్పాటు చేస్తారని కాశి బాబు తెలిపారు. అలాగే నూతన దంపతులచే సంతాన గోపాల స్వామి పూజ కూడా చేయించడం జరుగుతుందన్నారు. నూతన దంపతులచే చేయించ బడిన కళ్యాణోత్సవానంతరం భక్తులకు స్వామివారి తలంబ్రాల బియ్యం, తీర్థ ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో అప్పల సూర్య కామేశ్వరరావు, మోడేకుర్తి లక్ష్మీ నాగరామ సోమయాజులు శర్మ, తోలేటి శ్రీనివాసరావు, సాగి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి



- కాట్రావులపల్లిలో 12 మందికి 5,38,244 విలువైన చెక్కుల పంపిణీ
- ఇంటింటికి వెళ్లి పరామర్శించి చెక్కులు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**జగ్గంపేట, (మనసులో మాట) ఆగస్టు 26:**

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో 12 మందికి 5,38,244 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు కావడంతో మంగళవారం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటికి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై 12 మంది ఇండ్లకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం నుండి వచ్చిన చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకోలేని పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు వరంగా మారాయని అన్నారు.ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పార్టీల భేదాలు లేకుండా అనారోగ్యం బారిన పడి వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ పేరుకే పరిమితమైందని, కూటమి ప్రభుత్వం వచ్చాక పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మారకుండా సీఎం సహాయనిధి ద్వారా నేరుగా లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు.ఈరోజు నుండి ఏ గ్రామంలో చెక్కుల పంపిణీ ఉన్నా ఆ గ్రామానికి స్వయంగా వెళ్లి బాధితులను పరామర్శించి చెక్కులు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రజల కష్టంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, అడబాల వెంకటేశ్వరరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మాజీ సర్పంచ్ సుంకర సీతారామయ్య తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మురికి నీటితో ప్రయాణికులకు ప్రాణ సంకటం.. స్పందించిన అధికారులు

- మనసులో మాట కథనంతో సమస్యకు పరిష్కారం.. హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు

**గోకవరం, (మనసులో మాట ) ఆగస్టు 25 :**

గోకవరం-రంపయర్రంపాలెం రహదారి పై మురుగునీరు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమస్యపై మనసులో మాట ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారిపై రోజుల తరబడి నిలిచిన మురుగునీటిని తొలగించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో ప్రయాణికులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గోకవరం మేజర్ పంచాయతీ పరిధిలోని గోకవరం-రంపయర్రంపాలెం రహదారిపై మురుగునీరు రోడ్డుపైకి చేరి నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, బాటసారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని మనసులో మాట వెలుగులోకి తీసుకువచ్చింది. వర్షాలు పడిన సమయంలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుండటంతో ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన మురుగునీటిని తొలగించే చర్యలు చేపట్టారు. దీంతో రహదారిపై రాకపోకలు సులభతరమయ్యాయని ప్రయాణికులు తెలిపారు.

**పత్రిక కథనానికి స్పందన**

ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపిన మనసులో మాటకు స్థానికులు, వాహనదారులు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారం జరిగేలా పత్రికలు చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే



సమస్యలపై అధికారులు ఇదే విధంగా తక్షణ స్పందన కనబరిస్తే మరిన్ని సమస్యలు పరిష్కారమవుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు

మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఆదర్శనిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలి.

- **జిల్లా జాయింట్ కలెక్టర్ వై ఖోమ్ నిధడయాదేవి.**



**అమలాపురం( మనసులో- మాట) ఆగస్టు25:**

గోదావరి పుష్కరాల సన్నద్ధతపై పుష్కర ఘాట్ల నిర్వహణ పనులు వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి తెలిపారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జూమ్ మీటింగ్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఘాట్ల అభివృద్ధి, ఆధ్యాత్మిక దేవాలయాల నిర్వహణ, పర్యాటకం, మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

జూమ్ మీటింగ్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలు 2027 అఖండ గోదావరి పరివాహక ప్రాంతాలైన వాడపల్లి ,అంతర్వేది, కోటిపల్లి, అప్పనపల్లి, కుండలేశ్వరం గోదావరి తీరంలో ఆధ్యాత్మికత, దైవ భక్తి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని గోదావరి విశిష్టత పెంపొందించే విధంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు.

గోదావరి పుష్కర ఘాట్ల నిర్వహణ పనులపై దృష్టి సారించి శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు.

పోలీస్, దేవాదాయ, పర్యాటకం ఇరిగేషన్,పంచాయతీ శాఖల సమన్వయంతో నిర్దిష్టమైన ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ఆమె తెలిపారు.

గోదావరి పుష్కరాల సమయంలో భక్తులు రద్దీ నియంత్రణ పై దృష్టి సారించి, బస్సులు రాకపోకలు విషయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు డివిజన్ మండల స్థాయి అధికారులు రెవెన్యూ, దేవాదాయ, ఇరిగేషన్ పంచాయతీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పంచరామ క్షేత్రంలో కలెక్టర్ సతీమణి ప్రత్యేక పూజలు



**సామర్లకోట (మనసులో మాట) ఆగస్టు 25;**

సామర్లకోట పంచరామ భీమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సతీమణి దివ్య ప్రసాద్ మంగళవారం సామర్లకోట పంచరామ క్షేత్రాన్ని దర్శించారు. ఈవో బల్ల నీలకంఠం ఆధ్వర్యంలో అధికారులు, అర్చక స్వాములు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలోని శివలింగానికి దివ్య ప్రసాద్ జలాభిషేకం నిర్వహించారు. బాల త్రిపుర సుందర ఈ సమేత భీమేశ్వర స్వామిని దర్శించి పూజలు చేశారు. అర్చకులు రాంబాబు శర్మ వెంకన్న శర్మ రాజగోపాల్ శర్మ సోమేశ్వర శర్మ వినయ్ శర్మ తదితర పండితులు కలెక్టర్ సతీమణి దివ్య ప్రసాద్ కు వేద ఆశీస్సులు అందించగా, ఈ ఓ నీలకంఠం శేష వస్త్రాలను ప్రసాదాన్ని అందించారు. దేవాదాయ శాఖ ప్రతినిధులు వీరభద్రరావు, మనోజ్, బిక్కిన నాని, సూపర్డెంట్ ఈశ్వరరావు, అన్నదానం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**జగ్గంపేట (మనసులో మాట) ఆగస్టు25:**



మంగళవారం జగ్గంపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని విభాగాలను జేసి క్షుణ్ణంగా పరిశీలించారు.కార్యాలయాల రికార్డు రూమ్, సిబ్బంది హాజరు పట్టికలను జేసీ తనిఖీ చేసి వివరాలు ఆరా చేశారు. ప్రధానంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీల పరిష్కార పురోగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండలంలోని ఆయా గ్రామాల వీఆర్వోలు, సర్వేర్లతో సమీక్ష నిర్వహించారు. మీ సేవ డాష్ బోర్డులోని వివరాలు ఆధారంగా రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు, 22ఏ, మ్యూటేషన్ భూ సమస్యలపై అందిన దరఖాస్తులకు తిసుకున్న చర్యలను ఈ సందర్భంగా జేసీ సమీక్షించారు.ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. ప్రజలకు సకాలంలో రెవెన్యూ సేవలు అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా అందిస్తున్న సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఇందుకు అధికారులు ఎల్లాపుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రధానంగా పీజీఆర్ఎస్, 22ఏ, రీ సర్వేలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అంశాల పట్ల ప్రతివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూ పరిపాలన ముఖ్య కమిషనర్లు.. భూ పరిపాలనా అంశాలపై సమీక్షిస్తున్నారని ఆ దిశగా ఆశించిన పురోగతిని కనబరచాలన్నారు. అనంతరం కార్యాలయం పరిసరాలను, రికార్డు రూమ్ లను ఆయన పరిశీలించి కార్యాలయ ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులకు, సిబ్బందిని ఆదేశించారు.ఈ తనిఖీలో జేసీ వెంట తహసిల్దార్ జేవీఆర్.రమేష్, డిప్యూటీ తహశీల్దార్, రీ సర్వే తహసీల్దార్లు, అధికారులు ఇతర కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్ష నిర్వహణ కు పటిష్ట ఏర్పాట్లు

- **జిల్లాలో 5 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25:**




జాతీయ స్థాయిలో ఈ నెల 30న జరగనున్న నీట్ పీజీ (జాతీయ అర్హత) పరీక్షను కాకినాడ జిల్లాలో అత్యంత ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నీట్ పీజీ జాతీయ అర్హత పరీక్ష నిర్వహణపై న్యూఢిల్లీ కర్తవ్యం 1 నుంచి భారత ప్రభుత్వం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పే నాయక్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు.

**వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే నీట్ పీజీ జాతీయ అర్హత పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు ఈ పరీక్ష జరగనుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, గట్టి పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## గత రెండేళ్లుగా నిరంతర సేవ.. 500 మందికి అన్నదానం

- **డొక్కా సీతమ్మ క్యాంటీన్ లక్ష్యం ఆకలి తో ఉన్నవారికి అన్నం పెట్టడం**
- **జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.**

**జగ్గంపేట (మనసులో మాట) ఆగష్టు 25:**



**పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా..**
**ప్రతి మంగళవారం అన్నదానం**

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్‌లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేదలు, నిరుపేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మందికి ఉచితంగా భోజనం అందించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సేవలో భాగంగా ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం ఎంతో గొప్ప సేవ అని, ఎలాంటి ప్రచారం ఆశించకుండా గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో 500 మందికి భోజనం అందించడం అభినందనీయమని అన్నారు.పవన్ కళ్యాణ్ గారి సేవా సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తూ.. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా డొక్కా సీతమ్మ కాంటీన్ సేవలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో సూరంపాలెం బాలు,మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, పులి ప్రసాద్,టాటా శ్రీను, యర్రా సాయి, గండికోట శ్రీను పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాకినాడలో ఘనంగా 'నశా ముక్త్ భారత్' బైక్ ర్యాలీ







- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టీమ్
- బ్రహ్మకుమారీస్ పిలుపు

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**

సమాజంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు పదార్థాల నుంచి యువతను రక్షించి, వ్యసన రహిత భారత్‌ను నిర్మించే దిశగా డ్రగ్స్ మహమ్మద్ కేవలం వ్యక్తిగత లేదా సామాజిక సమస్య మాత్రమే కాదని అది దేశ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమని ఈగల్ విభాగ సీపీ జి వెంకటేశ్వర్లు, ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు పిలుపునిచ్చారు.కాకినాడలో భారీ అవగాహన కార్యక్రమం బ్రహ్మకుమారీస్ సంస్థ, ఈగల్ టీమ్ సంయుక్త ఆధ్వర్యంలో 'నశా ముక్త్ భారత్ అభియాన్', 'మిషన్ స్పందన్'లో భాగంగా మంగళవారం 150కి పైగా బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞల మహా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ర్యాలీ కార్యక్రమం సర్పవరం జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ కుళాయి చెరువు జంక్షన్ మీదుగా వివేకానంద పార్క్ వరకు సాగింది. దేశాన్ని వ్యసనాల బారి నుంచి కాపాడాలనే సందేశంతో పాటు, భారత మాత వేషధారణ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా యువత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ సిఐ జి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ యువశక్తి సరైన మార్గంలో నడిచినప్పుడే ప్రగతి సాధ్యమని అన్నారు.గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే '1972' టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలి. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతారు. మాదకద్రవ్యాల కేసుల్లో పట్టుబడితే కఠిన శిక్షలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. క్రిమినల్ రికార్డు నమోదైతే యువత విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోయి భవిష్యత్తు నాశనమవుతుందని స్పష్టం చేశారు.వ్యసనాలకు బానిసలైన వారి సమాచారాన్ని ఈగల్ టీమ్‌కు అందిస్తే, వారికి కౌన్సిలింగ్ మరియు బ్రహ్మకుమారీస్ ద్వారా ధ్యానం (మెడిటేషన్) నేర్పించి మానసిక ప్రశాంతత చేకూరుస్తారు.ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగ ద్రవ్యాల నిర్మూలన కఠిన చర్యలు తీసుకుంటున్నాయని దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు ద్రక్షకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ పోరాటం కేవలం వ్యసనపరుల కోసమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి దేశాభివృద్ధికి, భావితరాల భద్రతకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు, ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ కళ్యాణచక్రవర్తి, బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జ్ రజనీ దీదీ, ఈగల్ టీమ్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం అందరితో వ్యసన విముక్తి ప్రతిజ్ఞ చేయించారు.

# ముగిసిన జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు



- రెండు విడతలుగా శిక్షణా కార్యక్రమం
- అంగన్వాడీల బోధనా సామర్థ్యాల మెరుగుదలకు జ్ఞానజ్యోతి తోడ్పాటు

**కాజులూరు, మనసులో మాట, ఆగస్టు 25**

తాళ్లరేవు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన జ్ఞానజ్యోతి రెండో విడత శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్. లక్ష్మి ఆధ్వర్యంలో రెండు విడతలుగా నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆగస్టు 22, 24, 25 తేదీల్లో మూడు రోజులపాటు జరిగిన రెండో విడత శిక్షణలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత సమర్థవంతంగా బోధన అందించేందుకు అవసరమైన పద్ధతులు, విద్యా కార్యకలాపాలపై శిక్షణ ఇచ్చారు. జ్ఞానజ్యోతి శిక్షణ ద్వారా అంగన్వాడీ కార్యకర్తల బోధనా సామర్థ్యాలు మెరుగుపడి, చిన్నారుల అభ్యసన సామర్థ్యాల పెంపునకు దోహదపడుతుందని తాళ్లరేవు సీడీపీఓ వై. శ్రీదేవి తెలిపారు. చిన్నారుల వయస్సు, అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను అనుసరించడం, ఆసక్తికరమైన విద్యా కార్యకలాపాల ద్వారా పిల్లల్లో నేర్చుకునే ఉత్సాహాన్ని పెంపొందించడం వంటి అంశాలపై శిక్షణలో దృష్టి సారించినట్లు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేంద్రాల్లో ఆచరణలో పెట్టడం ద్వారా చిన్నారులకు మరింత మెరుగైన సేవలు అందించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు ఎన్. వెంకటలక్ష్మి, పి. కనకరత్నం, కె. సత్యనారాయణ, కె. రవికుమార్, మండల విద్యాధికారి డేవిడ్, గొల్లపాలెం హైస్కూల్ హెచ్ఎం సుశీలమణి, గొల్లపాలెం, కాజులూరు, కోలంక సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, హనుమావతి, అన్నవరం, మాత శేష్, సలాది లక్ష్మి, నందికోళ్ల నాగమణి, వై. వరలక్ష్మి, రాయుడు సుజాత, పొలుగుమాటి నాగమణి, అరుణ, పద్మావతి, కళ్యాణి, లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో క్రీడా పోటీలు ప్రారంభించిన వీసీ ప్రసన్న శ్రీ



**రాజానగరం (మనసులో మాట) ఆగష్టు 25**

ఈనెల 29వ తేదీన నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ మైదానంలో మెన్ క్రికెట్ పోటీలను వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ ప్రారంభించారు. టాస్ వేసి బ్యాటింగ్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులందరూ క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తున్నామని అందరూ ఉత్సాహంగా దీనిలో పాల్గొనాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. క్రికెట్ వాలీబాల్ త్రో బాల్ వంటి పోటీలు ఈనెల 28వ తేదీ వరకు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు

# దివ్యాంగుల పాఠశాలలో ఆలయన్స్ క్లబ్ అల్పాహార వితరణ



**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**

కాకినాడ ఆలయన్స్ వివేకానంద క్లబ్ ఆధ్వర్యంలో మహర్షి బులుసు సాంబమూర్తి దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం (టిఫిన్స్) పంపిణీ చేశారు. స్థానిక సూర్యారావుపేట శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావన్ అర్చకులు రవీంద్ర భట్ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేదాశీర్వచనాలు అందించిన అర్చకులు రవీంద్ర భట్‌ను క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అనంతరం రవీంద్ర భట్ కుటుంబ సమేతంగా విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, వారికి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ కె. సతీష్, క్లబ్ ట్రెజరర్ పద్మారామ్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కొమ్మన తాతారావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు



మనసులో మాట

## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలి



- **యూటీఎఫ్ డిమాండ్**

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**

యూటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు కాకినాడ కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ కాకినాడ పీ సీ ఈ జె 9యూ అధ్యక్షుడు సీ హెచ్ సూరిబాబు ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది.ఈ నిరసన ప్రదర్శన ను ఉద్దేశించి యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి రవి చక్రవర్తి మాట్లాడుతూ ఇటీవల ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా నిర్వహించడానికి విడుదల చేసిన స్పెషల్ టెట్ ను ఉపాధ్యాయులకు ఎటువంటి మినహాయింపులు లేకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) కి సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.యూటీఎఫ్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి వి నగేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న స్పెషల్ టెట్ నందు అర్హత మార్కులు 60 గా ఉండాలని , ఏ సబ్జెక్ట్ బోధించే ఉపాధ్యాయులకు ఆ సబ్జెక్ట్ లోనే టెట్ పరీక్ష నిర్వహించాలని, టెట్ పరీక్షలు ఆఫ్లైన్ లో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**ఈ నిరసన ప్రదర్శన అనంతరం కలెక్టర్ కి మెమోరెండం ఇవ్వడం జరిగింది.**

ఈ నిరసన కార్యక్రమంలో యూటీఎఫ్ కాకినాడ జిల్లా సహాధ్యక్షురాలు బి నాగమణి, సహాధ్యక్షుడు ఎన్ గోవిందరాజులు, కోశాధికారి పి వి ఎన్ గణేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు కె పెద్దిరాజు, ఆర్ జయప్రకాష్, సీ హెచ్ ఆశీర్వాదం, జీ సతీష్, వి సోనీ తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించుకుందాం.

- **ఎస్సై టి రామకృష్ణ కోటనందూరు**

**కోటనందూరు (మనసులో మాట) ఆగష్టు 25**

మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించుకుందామని ఎస్సై టి రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు మైక్ అనౌన్స్మెంట్ ద్వారా వివరించారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం,అల్లిపూడి, కే కొత్తూరు, పి కొత్తూరు, కేఏ మల్లవరం, కే ఓ అగ్రహారం గ్రామాల్లో కోటనందూరు పోలీసులు మాదకద్రవ్యాల వినియోగంపై మరియు దాని వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు బానిసలు అయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. మండల వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నియంత్రణ కొరకు ప్రత్యేక యంత్రాంగం పనిచేస్తుందన్నారు

## ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసు నిందితుడు సాదిక్‌ను కఠినంగా శిక్షించాలి

- **కలెక్టర్‌ను కలిసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**



సంచలనం సృష్టించిన పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య కేసులో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను కలిశారు. నూకరాజు మనవడు రిలయన్స్ కార్తీకేయ రెడ్డితో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లిన ఎంపీ, బాధిత బాలుడికి భద్రత కల్పించాలని, వారి కుటుంబ ఆస్తులను పరిరక్షించాలని మరియు సమగ్ర దర్యాప్తు జరపాలని కోరుతూ వినతిపత్రం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ నిందితుడిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు సాదిక్ వేధింపులే కారణమని, కెనడా నుంచి తెచ్చిన విషపూరిత పౌడర్‌ను ప్రొటీన్ షేక్స్‌లో కలిపి హత్యలకు పాల్పడ్డాడని ఆరోపించారు. తల్లి సౌజన్య రాసిన లేఖలో సాదిక్ పెట్టిన శారీరక, మానసిక వేధింపులు, 24 గంటల ఫోన్ ట్రాకింగ్, మతమార్పిడి ఒత్తిడుల వివరాలు ఉన్నాయని పేర్కొన్నారు.

**ఇంట్లో దేవుడి ఫొటోలు తొలగించి ఖురాన్ చదవాలని, నమాజ్ చేయాలని బెదిరించాడని వివరించారు.**

పిల్లలను అడ్డం పెట్టుకుని తల్లులను టార్గెట్ చేస్తూ పక్కా ప్రణాళికతో సాగించిన కుట్ర ఇదని ఆయన విమర్శించారు.

నూకరాజు కుటుంబానికి చెందిన పూర్తి ఆస్తులు బాలుడు కార్తీకేయ రెడ్డికే దక్కేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎంపీ తెలిపారు. అలాగే, సాదిక్ వద్ద కోచింగ్ తీసుకున్న మిగతా పిల్లల పరిస్థితిపై విచారణ జరిపి వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని, ఈ కేసును సీబీఐకి అప్పగించి నిందితుడికి ఉరిశిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. నిందితుడి తరఫున ఎవరూ వాదించవద్దని బార్ అసోసియేషన్‌కు విజ్ఞప్తి చేశారు.

అనంతరం బాలుడు కార్తీకేయ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తన కుటుంబానికి జరిగిన ఘోరాన్ని వివరించి కన్నీటిపర్యంతమయ్యాడు.

తాను మూడో తరగతిలో రైఫిల్ షూటింగ్ నేర్చుకుంటున్న సమయంలో సాదిక్ కోచ్‌గా పరిచయమై తమ కుటుంబంలోకి ప్రవేశించాడని తెలిపాడు.తన తల్లి సౌజన్యను ప్రతిరోజూ చిత్రహింసలకు గురిచేసేవాడని, తండ్రికి ప్రొటీన్ షేక్‌లో కెమికల్ కలిపి ఇచ్చి కిరాతకంగా చంపేశాడని ఆరోపించాడు.

ఈ విషయాలు బయటకు చెబితే ఉగ్రవాదులకు అమ్మేస్తానని బెదిరించేవాడని, కుటుంబాన్ని నాశనం చేసి తనను అనాథను చేశాడని, ప్రస్తుతం బయటకు రావాలంటేనే తీవ్ర భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రాధాన్యం

- **మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం (మనసులో మాట) ఆగష్టు 25**




తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును మంత్రి సుభాష్ అందజేశారు. రామచంద్రపురం మండలం కందులపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వినకోటి స్టాలిన్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ నేపథ్యంలో టీడీపీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును స్టాలిన్ భార్య అనూషకు మంగళవారం మంత్రి సుభాష్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు పార్టీ రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

కార్యకర్త కష్టాల్లో ఉంటే పార్టీ కుటుంబంలా అండగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. కోటి మందికి పైగా సభ్యులతో బలమైన కుటుంబంగా ఉన్న తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలకు కష్టకాలంలో భరోసాగా నిలుస్తోందన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రమాద బీమా కార్యక్రమాన్ని అమలు చేయడం అభినందనీయమన్నారు.ప్రమాద బీమా ద్వారా స్టాలిన్ కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. కార్యకర్తల సంక్షేమం, వారి కుటుంబాల భద్రత కోసం టీడీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, టీడీపీ మహిళా నాయకురాలు వయ్యిల గజలక్ష్మి, పలివెల ప్రకాష్ తదితరులుపాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఐ బ్యాంకు ఆధ్వర్యంలో జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు

**కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25**

ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జరిగే జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలను పురస్కరించుకుని "లకంసాని విరీస్ మానస్ రెడ్ క్రాస్ ఐ బ్యాంకు" యొక్క నేత్రదాన అవగాహన గోడ పత్రికను కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్. లావణ్య కుమారి రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామా రావు లు ఈరోజు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎస్ .లావణ్య కుమారి మాట్లాడుతూ మరణానంతరం మనం చేసే నేత్ర దానం ఇద్దరు అంధులకు దృష్టి ని ఇస్తుందని కాబట్టి నేత్రదానం గురించి ప్రజలలో మరింత అవగాహన కల్పించడమే తమ ఉద్దేశం అని కావున ప్రజలు నేత్ర దాన ప్రతిజ్ఞకు ముందుకు రావాలని తెలియ చేసారు. రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేసారు .వై డి రామా రావు మాట్లాడుతూ రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ద్వారా ఇప్పుడు 8 కేంద్రాలలో నేత్ర సేకరణ చేస్తున్నామని భవిష్యత్తులో అన్ని జిల్లాలలో నేత్ర సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియచేసారు .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏ డి రమణమ్మ, ఐ బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# సాదిక్ ఖాన్ కేసులో వైసీపీకి సంబంధం లేదు

- తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సుంకర విద్యాసాగర్




కాకినాడ (మనసులో మాట) ఆగష్టు 25

కాకినాడలో ఏ ఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సాదిక్ ఖాన్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు సుంకర విద్యాసాగర్ మంగళవారం స్పష్టం చేశారు. కాకినాడ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ

సాదిక్ ఖాన్‌ను బహిరంగంగా ఉరితీయాలినిందితుడు సాదిక్ ఖాన్ వల్ల ఒక నిండు కుటుంబం బలైపోయి, చిన్నారి అనాథగా మిగిలిపోవడం అత్యంత బాధాకరమని విద్యాసాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి పేరుతో వేధింపులకు పాల్పడి, ఆస్తులు లాక్కునే వారిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. బాధితురాలు రాసిన లేఖలోని అంశాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, సాదిక్ ఖాన్‌తో పాటు సహకరించిన వారందరికీ కఠిన శిక్ష పడేలా చూడాలని, అవసరమైతే బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు.శవాలపై కుల, మత రాజకీయాలు సరికాదు

నగరంలో ఏ ఘటన జరిగినా వైసీపీకి, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ఆపాదించడం దుర్మార్గమని విద్యాసాగర్ మండిపడ్డారు. ప్రోటోకాల్ ప్రకారం గతంలో ప్రజాప్రతినిధులుగా వివిధ ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఫోటోలను పట్టుకుని, కేవలం సోషల్ మీడియా వ్యూస్, డబ్బుల కోసం తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాదిక్ తమ పార్టీ సభ్యుడు కాదని, అతనితో ఎటువంటి సంబంధాలు లేవని తేల్చిచెప్పారు. శాదిక్ తో పాటు మరో తొమ్మిది మంది టెర్రరిస్ట్ ముఠాలు కాకినాడ రాజమండ్రిలో 15 కుటుంబాలను వేధించాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆరోపణపై పోలీసులు లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించి నిజాలు వెలుగు తీయాలని పేర్కొన్నారు. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి హయాంలో కాకినాడ ఎంతో అభివృద్ధి చెందిందని, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా పేద, మైనార్టీ ప్రజలకు అండగా నిలిచారని, ఇలాంటి చిల్లర రాజకీయాలతో ఆయన ప్రతిష్టను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు.

ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు ఆపకపోతే సంబంధిత సోషల్ మీడియా ఛానళ్లు, వ్యక్తులపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్ మాట్లాడుతూ సాదిక్‌తో పాటు ఉగ్రవాదులు ఉన్నారని, 15 కుటుంబాలను వేధించారని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి చేస్తున్న ఆరోపణలపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరారు.కాకినాడ నగరంలో హిందూ ముస్లింలు ఎంతో సోదరభావం తో కలిసిమెలిసి జీవిస్తున్నారని, ఇక్కడ ఉగ్రవాదులు ఉన్నారంటూ విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు. కాకినాడ శాంతిభద్రతలకు మారుపేరని, రాజకీయ మైలేజీ కోసం మైనార్టీలపై, వైఎస్సార్‌సీపీపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని హితవు పలికారు. అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, ఎవరు తప్పు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. అలాగే సోషల్ మీడియా వేదికగా నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనార్టీ విభాగం సీనియర్ నాయకులు ఎండి అస్గర్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీం బాషా, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అలీషా, జిల్లా అధ్యక్షుడు ఎండి బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ రెహమాన్ ఖాన్, జిల్లా సెక్రెటరీ మహమ్మద్ కరీం, అజ్జు తదితరులు పాల్గొన్నారు

## ఏ పి ఎస్ పి లో పని చేయుటకు


- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థానిక అర్హులైన
- అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
- కమాండెంట్ పి. సత్తిబాబు

రాజమహేంద్రవరం (మనసులో మాట) ఆగష్టు 25

రాజమహేంద్రవరంలోని 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి లో వివిధ అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీకి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థానిక అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి కమాండెంట్ పి. సత్తిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భర్తీ చేయనున్న పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి. రికార్డు అసిస్టెంట్ 1 పోస్టు,ఆఫీస్ సబార్డినేట్ 1 పోస్టు, స్వీపర్ 9 పోస్టులు, స్కావెంజర్ 3 పోస్టులు, కుక్ 14 పోస్టులు, ధోబీ 5 పోస్టులు,బార్బర్ 4 పోస్టులుమొత్తం 37 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.పూర్తి నోటిఫికేషన్, దరఖాస్తు నమూనా తదితర వివరాలు eastgodavari.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంపిక విధానం, రిజర్వేషన్లు, విద్యార్హతలు, వయోపరిమితి, ఇతర అర్హతలు, నిబంధనల కోసం అభ్యర్థులు పూర్తి నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచించారు. అభ్యర్థులు ఈ నెల 27 ఉదయం 10 గంటల నుంచి సెప్టెంబర్ 5 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. పూర్తిగా నింపిన దరఖాస్తులను కమాండెంట్, 4వ (ఐఆర్) బెటాలియన్, ఏ పి ఎస్ పి , ఏ వి అప్పారావు రోడ్డు, లాలాచెరువు, రాజమహేంద్రవరం 533106 చిరునామాకు ప్రత్యక్షంగా లేదా పోస్టు ద్వారా సమర్పించాలని కమాండెంట్ తెలిపారు

## కోటనందూరులో మస్జిద్ ఏ రసూల్ నూతన మసీదు ప్రారంభం



కోటనందూరు (మనసులో మాట)ఆగష్టు 25

కాకినాడ జిల్లా కోటనందూరులో మసీద్ ఏ రసూల్ నూతన మసీదు ప్రారంభించారు. సుమారు 35 లక్షల రూపాయలతో నిర్మించిన ఈ మసీదు ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు అనంతరము మంగళవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనాబ్ మహమ్మద్ రఫీ, జనాభా ఎస్కే అల్తార్ విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణం సర్వమత సమ్మేళనం హిందూ ముస్లిం క్రిస్టియన్ ఐక్యతతోనే సమ సమాజ స్థాపన కొనసాగుతుందని అన్నారు. మస్జిద్ ఏ రసూల్ ప్రెసిడెంట్ షేక్ మీరాబాయి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కుల మతాలకు అతీతంగా ఐక్యతతోనే ఉంటామని తెలియజేస్తూ, మిత్రులకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నజీర్ అహ్మద్ ఖాన్, షేక్ యాకుబ్, అబ్దుల్ సత్తార్, మహమ్మద్ రిజ్వాన్, ఖురేషి ద్దాయి, స్థానిక మసీదు పెద్దలు దర్గా మదీనా, బడా హుస్సేన్, షేక్ ఇసాక్ మరియు కోటనందూరు గ్రామ పెద్దలు అమల కంటి కొండలరావు, వెలగా గంగాధర రంగనాయకులు, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, కొరుప్రోలు రఘు, బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ అగ్రహారంలో "జనతా వారధి" కార్యక్రమం



రౌతులపూడి(మనసులో మాట)ఆగష్టు25:

మండలంలోని ఎస్ అగ్రహారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు లవుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనతా వారధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలుకూరు రాంకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను అర్జీల రూపంలో ప్రజల నుండి తీసుకున్నారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ కు గ్రామస్తులు లారీలు అధికంగా తిరగడం ప్రధాన సమస్యగా మారిందని దీనిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. రామ్ కుమార్ మాట్లాడుతూ మీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.

**బిజెపిలోకి భారీ చేరికలు**

భారతీయ జనతా పార్టీలోకి రామ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అల్లురాజుబాబు సమక్షంలో సుమారు 30 మంది చేరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు లవుడు శ్రీను కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరు రాంకుమార్ చేసే సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై పార్టీలకు చేరామని అటువంటి నాయకుడితో పని చేయడం మా అదృష్టమని ఎస్ అగ్రహారం గ్రామ ప్రజలు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు చిట్రా పాపారావు, భారతీయ జనతా పార్టీ నాయకులు గజ్జన్న దొర, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల తొలగింపు రగడ తగదు..

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆరోపణలపై ఎమ్మెల్యే వేగుళ్ళ కౌంటర్...
- ప్రశాంతంగా ఉన్న మండపేటలో అల్లర్లు సృష్టించాలని చూస్తే ఊరుకోం...
- పెద్దకాలువ వద్ద 10 ఎకరాలు ఉన్నట్లు చూపిస్తే 6.80 ఎకరాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తా...

మండపేట (మనసులో మాట) ఆగస్టు 25



మండపేట పట్టణంలోని పెద్దకాలువ వంతెన వద్ద ఇళ్ల తొలగింపు అంశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనపై చేసిన ఆరోపణలను రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దకాలువ వంతెన వద్ద ఆక్రమణల తొలగింపు ప్రక్రియను మున్సిపల్ అధికారులు న్యాయస్థానం ఇచ్చే అనుమతితోనే చేపట్టారని స్పష్టం చేశారు. బాధితులకు ముందస్తుగానే ప్రత్యామ్నాయ వసతి సదుపాయాలు చూపించారని పేర్కొన్నారు. నాలుగు నెలల క్రితం పెద్దకాలువ వంతెన ప్రాంతానికి చెందిన 14 కుటుంబాల వారు తనను కలిసి మున్సిపల్ అధికారులు తమకు నోటీసులు ఇచ్చి ఇళ్లు ఖాళీ చేయమంటున్నారని, తమకు నివసించడానికి వేరే ఆధారం లేదని చెప్పరన్నారు. వారందరికీ టిడ్కో అపార్ట్‌మెంట్లలో నివాసాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. కేవలం సాంకేతిక మ్యాపింగ్ లోపాలు వల్ల ఇద్దరికి మాత్రమే ఇళ్లు కేటాయించలేదని తెలిసిందని చెప్పి ఆ ఇద్దరితో పాటు అర్హులైన బాధితులు ఎంతమంది ఉన్నా వారందరికీ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పటంతో వారంతా అక్కడి నుండి వెళ్లిపోయారన్నారు. అనంతరం నివాసాలను ఖాళీ చేయడానికి సిద్ధపడిన బాధితులను వైసీపీ నాయకుడు పిల్లి శ్రీనివాస్ అడ్డుకుని దగ్గరుండి వారిని రెచ్చగొట్టేందుకు చేసిన కుట్రల వీడియోలను చూపించారు. వెళ్ళిపోవడానికి సిద్ధపడిన వాళ్ళని ఎక్కడికీ వెళ్ళొద్దు ఇక్కడే ఉండండి తాము తోట త్రిమూర్తులు తో సహా కనీసం 100 మంది ఇక్కడే ఉంటాం .. ఏమి వచ్చినా తమదే బాధ్యత అని చెప్పటం వైసీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఇళ్ళు తొలగించటానికి ఉదయం 5 గంటలకు వెళ్తే అర్ధరాత్రి వెళ్లారు అంటున్నారని అంటే మీరు అర్ధరాత్రి 2 గంటలకు వచ్చి అక్కడ పడుకున్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుంటే, అసూయతో ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి శాంతిభద్రతల సమస్యలు తీసుకురావాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న కుట్రలలో భాగంగానే మండపేటలో కూడా ఆందోళనలు సృష్టించాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షాలు ఉద్రిక్తతలు పెంచాలని చూసినప్పటికీ, మున్సిపల్ పోలీస్ శాఖ అధికారులు ఎంతో సంయమనంతో వ్యవహరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిస్థితిని చక్కదిద్దారని కొనియాడారు. పెద్దకాలువ వంతెన వద్ద తనకు 10 ఎకరాల స్థలం ఉందని, లేఅవుట్ కోసం దారి లేక ఇళ్లను కూల్చివేస్తున్నారనే ఆరోపణలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఆ 10 ఎకరాలు ఎక్కడ ఉన్నాయో చూపిస్తే, అందులోని 6 ఎకరాల 80 సెంట్ల భూమిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడానికి సిద్ధమని సవాల్ విసిరారు. లేదా తాను తప్పు మాట్లాడాను అని చెప్పి పత్రికా ముఖంగా బహిరంగంగా చెప్పాలన్నారు. ఆ ఆస్తి తాను సంపాదించింది కాదని, తాతల కాలం నుంచి వారసత్వంగా సంక్రమించిందని తెలిపారు. అది కూడా తన ఒక్కరి సొంతం కాదని ఫరం ఆస్తి అని అన్నారు. 1931లో నిర్మించిన సీతారామాంజనేయ రైస్ మిల్లు 15 ఏళ్ల క్రితమే మూతపడిందని పేర్కొన్నారు. రోడ్డు దారి లేకపోతే ఇన్నేళ్లు రైస్ మిల్లులో ధాన్యం, బియ్యం బస్తాలు ఎలా రవాణా చేశారని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయ్యే నాటికి ఉన్న ఆస్తులు, తోట ఎమ్మెల్యే అయ్యే నాటికి ఉన్న ఆస్తులు, ఇప్పటి ఇద్దరి ఆస్తుల వివరాలు న్యాయమూర్తి, న్యాయవాది లేదా ఆడిటర్ సమక్షంలో ఎక్కడైనా చూపించడానికి సిద్ధం అని తోట త్రిమూర్తులకు సవాల్ చేశారు. తమ కుటుంబం వారసత్వంగా వస్తున్న ఆస్తులు అమ్ముకుని రాజకీయం చేస్తుంటే, తోట కోట్లు కోట్లు దోచుకుంటూ ఇక్కడ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రైస్ మిల్లు ఫరం భూమి 3 యకరాల 20 సెంట్లు కు మధ్యలో రెండు కాలువలు ఉన్నాయని అలాంటప్పుడు ఏరకంగా రైస్ మిల్లు కు దారి చేసుకుంటామో చెప్పాలన్నారు. ఇలాంటివన్నీ బహుశా తోట త్రిమూర్తులు రామచంద్రపురంలో చేసి ఉండవచ్చునని అందుకనే అక్కడి ప్రజలు ఆయన్ని తన్ని తరిమేసారన్నారు. మండపేట వైసీపీ ఇన్‌చార్జ్ గా ఉన్న సమయంలో ఓం సిటీ 23 ఎకరాలు ఏ రకంగా గుంజుకున్నారో ఆ విషయాలన్నీ జనం ఎవరూ మర్చిపోలేదన్నారు. 2 నుంచి 3 కోట్లు చేసే పొలాన్ని కోటి 10 లక్షలకి బలవంతంగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకుని, వాళ్లకి డబ్బులు కూడా ఇవ్వకుండా ఆ స్థలాన్ని గజం 22 వేలకి అమ్ముకుని ఎకరం మీద 4 కోట్ల రూపాయలు సంపాదించారని తోట త్రిమూర్తులపై తీవ్ర ఆరోపణలు చేశారు. గుమ్మిలేరులో తాత, తండ్రి నుంచి తనకు సంక్రమించిన సుమారు 6 ఎకరాల ఆస్తిని మాత్రమే తాను 2024 ఎన్నికల ఖర్చుల కోసం రియల్ ఎస్టేట్‌గా మార్చినట్లు స్పష్టం చేశారు. ప్రతీ ఎన్నికల సమయంలో తన ఆస్తులనే అమ్ముకుంటూ రాజకీయం చేస్తున్నానని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తోట మాత్రం వైజాగ్ నుంచి నెల్లూరు, చిత్తూరు వరకు, అలాగే హైదరాబాద్, కర్ణాటక లో వేల కోట్ల ఆస్తులు సంపాదించారన్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేశారని అంటున్నారని కూటమి ప్రభుత్వం వచ్చాక తన అనుచరులు ఏ ఆస్తిని కబ్జా చేశారో నిరూపించాలని సవాల్ చేశారు. అంతక ముందు కబ్జాలు చేసిఉంటే గతంలో ఉన్నది వైసీపీనే కదా అప్పుడు ఆ ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోలేదని, లేదా అందులో ఏమైనా వాటాలు తీసుకున్నారా అని నిలదీశారు. నోరుంది కదా అని వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదని, రాజకీయాల్లో ఉన్నది ఉన్నట్లుగానే మాట్లాడాలని ఈ సందర్భంగా హెచ్చరిక జారీ చేశారు. మండపేట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకనే ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇకనైనా అభివృద్ధికి అడ్డుపడకుండా మారాలని హెచ్చరించారు. వైసీపీ నాయకుల బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, మండపేట నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు. అనంతరం పెద్దకాలువ వంతెన వద్ద ఉన్న తన సొంత ఆస్తిని, దానికి ఉన్న దారిని స్వయంగా మీడియా ప్రతినిధులకు తీసుకెళ్లి చూపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ మందపల్లి దొరబాబు, రాష్ట్ర టిఎన్ టియుసి అధికార ప్రతినిధి వాడ ప్రసాదరావు, అమలాపురం పార్లమెంట్ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మాజీ కౌన్సిలర్ కాశిన కాశీవిశ్వనాథం, జన సేన నాయకులు మామిడాల మనోకృష్ణ, బిజెపి నాయకులు మద్దుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## జిజిహెచ్ ఆర్ఎంసి సెక్యూరిటీ గార్డ్స్ కి ఎంఓయు ప్రకారం జీతాలు చెల్లించాలి

- క్యాజువల్ లీవులు అమలు చేయాలి
- సంబంధిత అధికారులు కాంట్రాక్టు సంస్థను ఆదేశించాలి
- సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్

కాకినాడ (మనసులో మాట) ఆగస్టు 25




కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి రంగరాయ వైద్య కళాశాలల్లో సెక్యూరిటీ సేవలందిస్తున్న కార్మికులకు ఎంఓయూ ప్రకారం జీతాలు చెల్లించాలని క్యాజువల్ లీవులు అమలు చేయాలని అందుకు తగిన విధంగా సంబంధిత అధికారులు శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యాన్ని ఆదేశించాలని సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్ చేసింది. మంగళవారం మధ్యాహ్నం కచేరి పేట సిఐటియు కార్యాలయంలో యూనియన్ సమావేశం లంకే ధర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ మాట్లాడుతూ శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ జిజిహెచ్ ఆర్ ఎం సి లలో 2025 జూన్ 1 నుండి సేవలు ప్రారంభించినప్పటికీ సెక్యూరిటీ గార్డ్స్ కి నెలకు కేవలం 12,099 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు.గత చాలాకాలంగా అమలవుతున్న క్యాజువల్ సెలవులను ఈ కాంట్రాక్ట్ వచ్చిన తర్వాత రద్దు చేశారని తెలిపారు.సెక్యూరిటీ గార్డ్స్ బ్యాంకు రుణాల కొరకు పేస్లిప్ అడుగుతున్నా యాజమాన్యం తిరస్కరించడం జరుగుతుందన్నారు. ప్రిన్సిపల్ ఎంప్లాయ్ గా ఉన్న జిజిహెచ్ అధికారులు కార్మికుల శ్రేయస్సు పట్ల శ్రద్ధ వహించి ఎంఓయూ ప్రకారం కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ జీతాలు చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ అక్రమంగా విధులకు దూరం చేయబడిన సెక్యూరిటీ గార్డ్స్ ను విధుల్లోకి తీసుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారానికి సిఐటియు ఆధ్వర్యంలో దశలవారీగా జరిగే ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నగర నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కాదా భాగ్యలక్ష్మి, చెక్క ధర్మారావు, శేరు దుర్గ, బాలరాజు, ఏ శ్రీనివాస్, షఫీ ఖాన్, భాస్కరరావు, రోజా, ఆదినారాయణ, కుమారి తదితరులు పాల్గొన్నారు


# "వెల్ఫేర్" దగాకోర్

## ఆర్థిక మోసాలే లక్ష్యంగా ఆవిర్భావం

- దొరికిన కాడికి దోచుకో .. దాచుకో లక్ష్యంగా పయనం
- ఖాతాదారులకు కుచ్చుటోపీ .. డైరెక్టర్లకు రాజభోగాలు
- ఆకర్షణీయమైన పథకాలతో అడ్డగోలు దోపిడీ
- విలాసవంతమైన జీవితం .. ఏజెంట్లకు కానరాని వైనం
- అవినీతి, అక్రమం లక్ష్యంగానే వెల్ఫేర్ ఎండి పయనం
- మోత మోగుతున్న కేసులు
- ఈడీ దర్యాప్తుతో వెల్లడైన అవినీతి లీలలు

(మొదటిపేజీ తరువాయి)

సేకరించి మోసానికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ సంస్థలో ప్రధానంగా నకిలీ రియల్ ఎస్టేట్ పథకాలు ప్లాట్ల పేరుతో ప్రజలను మోసం చేసినట్లు గుర్తించారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాల్లోని మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసి నిండా ముంచేసినట్లు ఈడీ గుర్తించింది. విశాఖపట్నంలో 'సొంత ఇల్లు హౌస్ ప్లాట్' ఇస్తామంటూ ఆకర్షణీయమైన మోసపూరిత పథకాలను ప్రవేశపెట్టి అమాయక పెట్టుబడిదారుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసినట్లు సుస్పష్టం అయింది. పొంజీ/చిట్ ఫండ్ తరహా మోసానికి పాల్పడి, డబ్బులు రెట్టింపు చేస్తామనే ఆశ కల్పించి, కొన్ని పథకాల ద్వారా డిపాజిట్ చేసిన డబ్బును కొద్ది రోజుల్లోనే రెట్టింపు చేస్తామని పెట్టుబడిదారులను నమ్మించారు. ఈడీ దర్యాప్తు ప్రకారం, వీరు పాత పెట్టుబడిదారులకు మెచ్యూరిటీ సొమ్మును చెల్లించడానికి కొత్తగా చేరిన ఇన్వెస్టర్ల నుండి వసూలు చేసిన నిధులను ఉపయోగించారు. వెల్ఫేర్ గ్రూపు ద్వారా సేకరించిన ప్రజల సొమ్మును రియల్ ఎస్టేట్ ల్యాండ్ లావాదేవీలకు ఉపయోగించకుండా, సంస్థ డైరెక్టర్లు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మరియు లగ్జరీ వస్తువుల కొనుగోలుకు మళ్లించినట్లు నిర్ధారణ అయింది. నిబంధనలకు విరుద్ధంగా షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ప్రజల నుండి అనధికారికంగా సేకరించిన డిపాజిట్ల వివరాలను దాచిపెట్టేందుకు సంస్థ యొక్క ఆర్థిక నివేదికలు మరియు అకౌంట్ బుక్స్‌ను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా అసలు విలువను తొక్కిపెట్టి, ప్రభుత్వానికి కట్టాల్సిన పన్నులను ఎగ్గొట్టేలా అక్రమ లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో వేలాది మంది నుండి వందల కోట్లు వసూలు చేసిన తర్వాత, వీరు ముందస్తు సమాచారం లేకుండా కార్యాలయాలను (బ్రాంచ్‌లను) రాత్రికి రాత్రే మూసివేసి బోర్డు తిప్పేశారు. దీంతో పెట్టుబడిదారులకు అటు ప్లాట్లు రాక, ఇటు డబ్బులు తిరిగి దొరక్క రోడ్డున పడ్డారు. ఈ అక్రమాలపై ఒడిశా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ రంగంలోకి దిగి విజయ ప్రసాద్ నివాసాలపై దాడులు నిర్వహించింది. ఈ సోదాలలో భాగంగా రూ. 1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లను సీజ్ చేయడంతో పాటు సంస్థకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేశారు. వెల్ఫేర్ గ్రూప్ సంస్థకు సంబంధించిన ఆర్థిక అక్రమ లావాదేవీలు మరియు రియల్ ఎస్టేట్ మోసం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చట్టపరంగా కఠినమైన దర్యాప్తు చర్యలను చేపట్టింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆగస్టు 2026లో ఈడీ అధికారిక ప్రకటన విడుదల చేస్తూ .. తమ సోదాల్లో అక్రమ లా




వాదేవీలకు సంబంధించిన రూ. 1.01 కోట్ల విలువైన పక్కా నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. వెల్ఫేర్ నిధుల మళ్ళింపు ద్వారా కొనుగోలు చేసినట్లు భావిస్తున్న 6 హైఎండ్ లగ్జరీ కార్లను ఈడీ సీజ్ చేసింది. ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును దాచేందుకు మరియు ఇతర లావాదేవీల కోసం ఉపయోగించిన సంస్థ మరియు దాని డైరెక్టర్లకు చెందిన 182 బ్యాంక్ ఖాతాలను ఈడీ తక్షణమే స్తంభింపజేసింది. దీనివల్ల నిధులు మరికొన్ని చోట్లకు చేతులు మారకుండా అడ్డుకట్ట వేసింది. నిందితుల ఆస్తులు, మనీ ట్రయిల్ గుర్తింపు, ఒడిశా క్రైమ్ బ్రాంచ్, జార్ఖండ్ సీఐడీ మరియు సీబీఐ గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ లోతైన దర్యాప్తు చేస్తోంది. రూ. 2,000 కోట్లకు పైగా వసూలు చేసిన డిపాజిట్లు ఏ విధంగా మళ్లించబడ్డాయి అనే మనీ ట్రయిల్ (ఆర్థిక మూలాలు) ను తెలుసుకోవడానికి స్వాధీనం చేసుకున్న కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు మరియు హార్డ్ డిస్క్‌లను ఈడీ క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది. బాధిత పెట్టుబడిదారులకు న్యాయం చేసేలా, అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను ముందస్తుగా అటాచ్ చేసేందుకు ఈడీ తదుపరి చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మళ్ల విజయ ప్రసాద్‌కు చెందిన వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, పలు ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థల ద్వారా నమోదైన కోర్టు కేసులు మరియు వాటి ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జార్ఖండ్‌లోని సీబీఐ ఆర్థిక నేరాల విభాగం మరియు అవినీతి నిరోధక శాఖ సెప్టెంబర్ 13, 2017న వెల్ఫేర్ సంస్థపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రజల నుండి డిపాజిట్లు వసూలు చేసి మోసం చేయడం నమ్మకద్రోహం వంటి చట్టవిరుద్ధ చర్యలపై ఈ కేసు నడుస్తోంది. జార్ఖండ్‌లోని కోడెర్మా బ్రాంచ్‌లో పెట్టుబడిదారుల నుండి భారీగా వసూలు చేసిన నిధులను తిరిగి చెల్లించకుండా ఎగ్గొట్టారనే ఆరోపణలపై సీబీఐ ప్రత్యేక కోర్టులో చార్జ్‌షీట్లు మరియు విచారణ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఒడిశాలో సుమారు రూ. 2 కోట్లకు పైగా నగదు డిపాజిట్లను వసూలు చేసి, బోర్డు తిప్పేసిన కేసులో ఒడిశా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు మళ్ల విజయ ప్రసాద్‌ను సెప్టెంబర్ 2021లో విశాఖపట్నంలో అరెస్ట్ చేసి, ట్రాన్సిట్ రిమాండ్‌పై ఒడిశాకు తరలించారు. ఈ కేసు ఒడిశా డిపాజిటర్ల ప్రయోజనాల పరిరక్షణ చట్టం, 2011 మరియు ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధ) చట్టం, 1978 కింద నమోదైంది. ఒడిశాలోని ప్రత్యేక కోర్టులో ఈ కేసు విచారణ దశలో ఉంది. జార్ఖండ్ సీఐడీ మరియు లోకల్ పోలీస్ కేసులు జార్ఖండ్‌లోని చైబాసా వంటి పలు ప్రాంతాల్లో స్థానిక బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జార్ఖండ్ సీఐడీ మరియు స్థానిక పోలీసులు కంపెనీ డైరెక్టర్లపై ఐపీసీ సెక్షన్లు 420 (చీటింగ్), 406 (నమ్మకద్రోహం), 120 బి (క్రిమినల్ ప్లాన్) కింద కేసులు నమోదు చేశారు. ఎన్‌సిఎల్‌టి మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ విచారణ జార్ఖండ్ హైకోర్టు ఆదేశాల మేరకు కోల్‌కతా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ సంస్థపై కంపెనీల చట్టం కింద ప్రత్యేక విచారణ జరిపింది. ఈ సంస్థ అక్రమాలకు పాల్పడిందని తేలడంతో నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో కూడా దీనికి సంబంధించిన కార్పొరేట్ మరియు దివాలా ప్రక్రియల లీగల్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు (2026)పైనున్న సీబీఐ, ఒడిశా మరియు జార్ఖండ్ కేసులను ప్రాతిపదికగా తీసుకుని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఒక సమగ్ర లీగల్ కేసును నమోదు చేసింది. ఆగస్టు 2026 లో జరిపిన సోదాల అనంతరం ఈ కేసు పరిధి మరింత విస్తరించింది. నిందితులపై కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లైంట్ (చార్జ్‌షీట్) దాఖలు చేసేందుకు మరియు సేకరించిన రూ. 2,000 కోట్ల నిధుల మళ్ళింపుపై లీగల్ అటాచ్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చేందుకు ఈడీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా, ఈ సంస్థపై ఐదుకు పైగా రాష్ట్రాల్లో క్రిమినల్, సివిల్ మరియు మనీలాండరింగ్ కోణాల్లో వివిధ కోర్టుల్లో సమాంతరంగా విచారణలు నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ కేంద్రంగా వెల్ఫేర్ బాధితులు సరస్వతి వేసిన కేసు, ఆంధ్రప్రదేశ్ లో గుడివాడలో నమోదు చేసిన కేసుతో పాటు వివిధ ప్రాంతాల్లో బాధితులు నమోదు చేసిన కేసులు కూడా కొనసాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా తనకు ఏమీ పట్టనట్టు, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఎమ్డీ మళ్ల విజయ ప్రసాద్, ఆ సంస్థ డైరెక్టర్లపై రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై బాధితులు అగ్రహోదాగ్రులు అవుతున్నారు.